# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 298, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శుక్రవారం - 10- జనవరి - 2025


## మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్



- సుక్మా, బీజాపూర్ జిల్లాల అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు
- గురువారం ఉదయం మొదలైన ఎన్‌కౌంటర్
- ఇంకా కొనసాగుతోందని అధికారుల వెల్లడి

## ఒక్క మ్యాథ్స్ సూత్రంతో.. ఏఐ స్వరూపమే మారిపోతుంది: సత్య నాదెళ్ల



న్యూఢిల్లీ : దేశంలో ఏఐ టెక్నాలజీ విషయంలో లక్షలాది మందికి నైపుణ్యాన్ని కల్పించే దిశగా అడుగులు వేస్తున్నామని మైక్రోసాఫ్ట్ ఛైర్మన్, సిఇఒ సత్య నాదెళ్ల అన్నారు. ఇండియా ఏఐ మిషన్‌తో కుదుర్చుకున్న ఒప్పందంలో 5 లక్షల మందికి నైపుణ్యం కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఇండియా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో అవగాహన ఒప్పందం, ఏఐని కొత్త ఆవిష్కరణలకు, దేశవ్యాప్తంగా వృద్ధిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఎంఓయూలో భాగంగా మైక్రోసాఫ్ట్, ఇండియా ఏఐ కలిసి 2026 నాటికి విద్యార్థులు, అధ్యాపకులు, డెవలపర్‌లు, ప్రభుత్వ అధికారులు, మహిళా పారిశ్రామికవేత్తలతో మిగతా..2లో

## అమెరికాలో కార్చిచ్చు విధ్వంసం.. ఆస్కార్ 2025 నామినేషన్లు వాయిదా



న్యూఢిల్లీ : అగ్రరాజ్యం అమెరికాలో కార్చిచ్చు విధ్వంసం సృష్టించింది.అమెరికాలో కుబేరులకు ఆవాసాలైన మూడు నగరాల్లో ఒకటైన లాస్‌ఏంజెలెస్ సిటీ లోని అత్యంత ఖరీదైన ది పాలిసాడ్స్ ప్రాంతంలో కార్చిచ్చు చెలరేగింది. దీంతో వేలాది ఎకరాల్లోని విలాసవంతమైన ఇళ్లు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. సంపన్న వర్గాలు నివసించే ఈ ప్రాంతాన్ని కార్చిచ్చు ముట్టడించడంతో.. పలువురు హాలీవుడ్ నటుల ఇండ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి.

# సూపర్ సిక్స్.. మోడీ ఫిక్స్ ?

## ఏపీలో చూస్తే ఖజనాలో నిధులు లేవు

- సూపర్ సిక్స్ హామీలే టీడీపీ కూటమికి విజయ సోపానాలు
- టీడీపీ కూటమి వీటిలో ఎన్ని హామీలు నెరవేర్చింది అన్నది కూడా చర్చ
- గత అయిదేళ్ల వైసీపీ పాలనలో ఏపీ సర్వనాశనం అయింది
- అసలే అప్పులతో ఉన్న ఏపీకి ఇది అసలు భరించలేని భారం
- ఏమి చేయాలి అంటే హామీలను అలా పక్కన పెట్టాలి



అమరావతి : సూపర్ సిక్స్ అన్నది ఎన్నికల ముందూ తరువాత కూడా ఒక అతి పెద్ద చర్చగానే ఉంటోంది. సూపర్ సిక్స్ హామీలే టీడీపీ కూటమికి విజయ సోపానాలు అయినాయి. ఆరు నూరు అయినా ఆరు హామీలూ నెరవేరుస్తామని అంటేనే జనాలు టీడీపీ కూటమికి ఓటు వేశారు అన్న విశ్లేషణలోనూ ఎన్నో నిజాలు ఉన్నాయి.

## ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ... ఆ ట్రైన్ ప్రత్యేకతలేంటి?



2లో

భువనేశ్వర్: విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలు ను ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్‌ఆర్‌ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ ఛేవారు. ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది.

## చెరువులు కబ్జా చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టం : హైడ్రా కమిషనర్ రంగనాథ్



శంషాబాద్ రూరల్, జనవరి 9 : చెరువులు , కుంటలు కబ్జాకు గురవుతున్నా ఇరిగేషన్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం శంషాబాద్ మున్సిపాలిటీలోని గొల్లవాని కుంట, ధర్మోజికుంటలు కబ్జాకు గురైనట్లు ఇటీవల మీడియాలో కథనాలు రావడంతో స్పందించిన రంగనాథ్ స్వయంగా పరిశీలించారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సర్వే నంబర్ 104లో గొల్లవాని కుంట మిగతా..2లో

## ఎన్ని ఎకరాలున్నా రైతుభరోసా, వాళ్లకు కూడా పెట్టుబడి సాయం.. భట్టి విక్రమార్క ఫుల్ క్లారిటీ




2లో

- జనవరి 26వ తేదీన రైతు భరోసా పథకాన్ని ప్రారంభించి
- ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున అన్నదాతల అకౌంట్లలో జమ చేయనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు
- గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు డబ్బులు పక్కదారి పట్టా
- అందరికీ రైతు భరోసా ఇస్తామని ధైర్యంగా చెప్పాలని కార్యకర్తలకు సూచించారు

# హ్యూమన్ సైకాలజీ తెలియదా?:

## టీటీడీ ఈవో, జిల్లా కలెక్టర్, ఎస్పీలపై చంద్రబాబు ఆగ్రహం

- తిరుపతి తొక్కిసలాట ఘటనాస్థలిని పరిశీలించిన చంద్రబాబు
- పరిమితికి మించి భక్తులను ఎలా అనుమతించారని ప్రశ్న
- భక్తులు పెరుగుతుంటే ఏం చేస్తున్నారని మండిపాటు
- పద్ధతి ప్రకారం పని చేయాలని హెచ్చరిక
- తమాషా అనుకోవద్దని సీరియస్ వార్నింగ్



అమరావతి : తిరుపతిలో తొక్కిసలాట ఘటన చోటు చేసుకున్న ప్రదేశాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. విజయవాడ నుంచి రేణిగుంట విమానాశ్రయానికి చేరకున్న చంద్రబాబు... అక్కడి నుంచి నేరుగా తిరుపతిలోని బైరాగిపట్టెడ వద్ద ఉన్న ప్రమాదస్థలికి వెళ్లారు. ఆయనతో పాటు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, మిగతా..2లో

## సినిమా షూటింగ్‌లకూ వందే భారత్ రైలు.. తొలిసారిగా చిత్రీకరించిన దర్శకుడు ఇతడే



న్యూఢిల్లీ : వందే భారత్ రైలును తొలిసారిగా సినిమా షూటింగ్ కు కోసం అందించారు. అవార్డు విన్నింగ్ ఫిల్మ్ మేకర్, నిర్మాత, దర్శకుడు అయిన షూజిత్ సిర్కార్ తన కొత్త సినిమా కోటసం ఈ రైలుపై కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. దీంతో వందే భారత్ రైలును తొలిసారి షూటింగ్ కోసం వినియోగించుకున్న వ్యక్తిగా ఆయన పేరు పొందారు. ముంబై సెంట్రల్ స్టేషన్ లో బుధవారం (డిసెంబర్ 8) షూజిత్ సిర్కార్ షూటింగ్ చేశారు. దానిలో భాగంగా స్టేషన్ లోని ఐదో నంబర్ ప్లాట్ ఫాంపై జరిపిన చిత్రీకరణలో వందే భారత్ రైలును ఉపయోగించారు.

## ఇలా కూడా మోసం చేస్తారా? .. పెళ్లి వేదికల పేరుతో 17 జంటలను మోసం చేసిన భారత సంతతి మహిళ



- దక్షిణాఫ్రికాలో ప్రిలిన్ మోహన్‌లాల్ అనే భారత సంతతి మహిళ ఘరానా మోసం
- ఒకే ఫంక్షన్ హాల్‌ను ఒకే రోజు 17 జంటలకు ఫేక్ బుకింగ్ చేసిన వైనం
- పెళ్లి వేదికకు చేరుకొని షాక్‌కు గురైన జంటలు
- నిందితురాలిని గుర్తించిన ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీ
- కోర్టులో ప్రవేశపెట్టిన పోలీసులు అధికారులు

## కేసీఆర్ నాయకత్వంలో నిబద్ధతతో ఎక్కడా పైసా అవినీతికి తావులేకుండా పని చేశా...

### గలీజు పనులు రేవంత్ చేస్తాడు.. మాకు ఆ ఖర్మ పట్టలేదు : కేటీఆర్

- తెలంగాణ భవన్‌లో ఆయన కార్యకర్తలతో మాట్లాడారు
- 'ఫార్ములా-ఈ రేస్ ఈవెంట్‌ని హైదరాబాద్‌లోనే ఉంచాలి
- తెలంగాణను ఒక ప్రధాన స్థావరంగా చేయాలని ఒక విజన్‌తో చేసిన పనితప్ప మరొకటి లేదు
- మేం మాత్రం ఖచ్చితంగా ఈ సంవత్సరం మొత్తం ప్రజా సమస్యల గురించే మాట్లాడుతాం
- కచ్చితంగా ప్రతి సమస్యను, ఆరు గ్యారంటీలు, 420 హామీలపై మాట్లాడుతాం



2లో

హైదరాబాద్ : రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వచ్చేందుకే ఫార్ములా-ఈ రేస్‌ను హైదరాబాద్‌కు తీసుకువచ్చామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. అవినీతి లాంటి గలీజు పనులు రేవంత్‌రెడ్డి చేస్తడు తప్పా తాము చేయమని, మాకు ఆ ఖర్మ పట్టలేదని కుండబద్దలు కొట్టినట్లుగా ఏసీబీ అధికారులు స్పష్టం చేశానని కేటీఆర్ అన్నారు.

## రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు అనుమతి



- ఈ నెల 13 నుంచి 23 వరకు విదేశాల్లో పర్యటించనున్న రేవంత్
- పాస్ పోర్టును ఆరు నెలల పాటు అప్పగించాలని కోరిన రేవంత్
- రేవంత్ అభ్యర్థనను అంగీకరించిన కోర్టు

## ఒక్క మ్యాథ్స్ సూత్రంతో..
## ఏఐ స్వరూపమే మారిపోతుంది: సత్య నాదెళ్ల

మొదటి పేజి తరువాయి

సహా 500,000 మందికి వ్యక్తులకు నైపుణ్యాన్నిఅందించనున్నారు. అలాగే 2030 నాటికి 10 మిలియన్ల మందికి ఏఐ స్కిల్స్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఎన్నడూ లేని విధంగా 3 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెడుతున్నందుకు సంతోషిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ పెట్టుబడి భారత్?లో ఏఐ ఆవిష్కరణలకు ఊతం ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ ప్రాంతీయ విస్తరణకు పెద్దపీట వేస్తోందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో పరిశోధనను చేపట్టాలని అన్నారు. ఏఐ కారణంగా ఉద్యోగ నష్టాల గురించి ఆందోళనలను ప్రస్తావిస్తూ, సాంకేతికత కొత్త అవకాశాలను సృష్టిస్తుందని, అలాంటి భయాలు ఎక్కువగా ఉన్నాయని నాదెళ్ల అన్నారు. బుధవారం నాదెళ్లతో ఫైర్‌సైడ్ చాట్‌లో పాల్గొన్న కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సహాయ మంత్రి జితిన్ ప్రసాద, నకిలీ కంటెంట్‌తో సహా ఏఐ టెక్నాలజీ గురించి కూడా వెల్లడించారు. సవాళ్లు పెద్దగా మారితే కొత్త చట్టాన్ని తీసుకురావడానికి ప్రభుత్వం వెనుకాడదని అన్నారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ కూడా ఈ చర్చలో భాగమయ్యారు. దేశంలో 3 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు సత్యనాదెళ్ల. దేశంలోని నలుమూలలా ఏఐ, క్లౌడ్ విస్తరణ కార్యక్రమాలు చేపడుతున్నామని, 20 వేలమందిని ఏఐ నిపుణులుగా తీర్చిదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అవగాహన ఒప్పందంలో భాగంగా వారు 20,000 మంది అధ్యాపకులకు ఫౌండేషన్ కోర్సులను అందించడానికి 10 రాష్ట్రాల్లోని 20 నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (NSTI??)/NIELIT కేంద్రాలలో ' ఏఐ ల్యాబ్‌లను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇదిలా ఉండగా, తాము అనుకున్నదానికంటే ముందే ఆ లక్ష్యాన్ని చేరుకున్నామని, ఇదే కార్యక్రమం కింద 2030 నాటికి 10 మిలియన్ల మందికి ఏఐ స్కిల్స్ అందించాలని లక్ష్యమని సత్యనాదెళ్ల వెల్లడించారు. ఇదిలా ఉండగా, దేశంలో మైక్రోసాఫ్ట్ విస్తరణ, పెట్టుబడి ప్రణాళికలపై సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో సత్యనాదెళ్ల భేటి అయ్యారు. ఈ భేటీపై ఆయన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు ప్రధాని మోదీ. భారతదేశంలో మైక్రోసాఫ్ట్ విస్తరణ, పెట్టుబడి ప్రణాళికల గురించి తెలుసుకోవడం జరిగింది. సాంకేతికత, ఆవిష్కరణలు, ఏఐకి సంబంధించి వివిధ అంశాలను చర్చించడం కూడా అద్భుతంగా ఉందని ప్రధాని మోదీ తెలిపారు. భారతదేశాన్ని ఏఐ రంగంలో అగ్రస్థానంలో ఉంచడమే కాకుండా.. ఈ ఏఐ ప్లాట్‌ఫారమ్ ద్వారా ప్రతి భారతీయుడికి ప్రయోజనం చేకూరేలా.. దేశంలో మా నిరంతర విస్తరణలో మీరు కలిసి పని చేయడం మాకు ఎంతగానో సంతోషాన్ని ఇచ్చిందని సత్య నాదెళ్ల అన్నారు. బెంగళూరు, ఢిల్లీలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై పలు అనుమానాలుపై క్లయింట్స్, ఇతర వాటాదారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ పెట్టుబడి ద్వారా మైక్రోసాఫ్ట్ 2025 నాటికి భారతదేశంలో 2 మిలియన్ల మందికి %ూ×% నైపుణ్య అవకాశాలను అందించడానికి దోహదపడుతుంది.

## అమెరికాలో కార్చిచ్చు విధ్వంసం..
## ఆస్కార్ 2025 నామినేషన్లు వాయిదా

మొదటి పేజి తరువాయి

ప్రస్తుతం లాస్ ఏంజెల్స్‌లో కార్చిచ్చు కొనసాగుతున్న ఈ క్రమంలో ఆస్కార్ 2025 నామినేషన్ల ప్రక్రియ వాయిదా పడింది. అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ఆస్కార్ నామినేషన్ ఓటింగ్ విండోను పొడిగించింది. దాదాపు 10,000 మంది అకాడమీ సభ్యుల కోసం ఓటింగ్ జనవరి 8న ప్రారంభమైంది.. జనవరి 12న ముగుస్తుంది. ఈ ప్రమాదం కారణంగా గడువును రెండు రోజులు పొడిగించారు. దీంతో ఓటింగ్ జనవరి 14న ముగియనుంది. ఇక, జనవరి 17న ప్రకటించాల్సిన నామినేషన్ల ప్రకటనను జనవరి 19కి వాయిదా వేశారు. అకాడమీ సీఈఓ బిల్ క్రామెర్ తేదీలలో మార్పులను వివరిస్తూ సభ్యులకు ఇమెయిల్ పంపించారు. కాగా, కార్చిచ్చు వేగంగా వ్యాపిస్తుండటంతో దాదాపు 30 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. చాలా మంది తమ సామగ్రి, వాహనాలను అక్కడే వదిలేసి ప్రాణాలు కాపాడుకోవడానికి తరలివెళ్లిపోయారు. ఒకవైపు వీధుల్లో పొగ కమ్మేయగా, మరోవైపు పుఒక్కసారిగా జనం రోడ్ల పైకి రావడంతో చాలా చోట్ల ట్రాఫిక్ స్తంభించింది. ఇక్కడ కొండలపై ఉన్న రహదారులు ఇరుగ్గా ఉంటాయి. దీనికి తోడు గాలులు ఎక్కువగా వీచడంతో మంటలు తొందరగా వ్యాపిస్తున్నాయి. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య
## ఛత్తీస్‌గడ్‌లో మరో ఎన్‌కౌంటర్

హైదరాబాద్ : ఛత్తీస్‌గడ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య గురువారం మరో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. సుక్మా, బీజాపూర్ జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో ఈ ఎదురుకాల్పులు జరుగుతున్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. మూడు దళాల భద్రతా సిబ్బందితో కూడిన ఒక జాయింట్ టీమ్ యాంటీ-నక్సలైట్ ఆపరేషన్ చేపడుతోందని, ఈ క్రమంలో గురువారం ఉదయం కాల్పులు మొదలయ్యాయని తెలిపారు. డీఆర్‌ఎస్ (డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్), స్పెషల్ టాస్క్ ఫోర్స్, కోబ్రా సిబ్బంది ఉమ్మడిగా ఈ ఆపరేషన్ చేపట్టారని వివరించారు. ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని, తదుపరి సమాచారం అందాల్సి ఉందని అధికారి పేర్కొన్నారు. కాగా, నవంబర్ నెల నుంచి ఛత్తీస్‌గఢ్‌లో వరుసగా ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. నక్సల్స్‌కు గట్టి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అయితే, ఈ ఎన్‌కౌంటర్లకు ప్రతీకారంగా మావోయిస్టులు ఇటీవల భద్రతా సిబ్బంది ప్రయాణిస్తున్న ఓ వాహనాన్ని ఐఈడీతో పేల్చివేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. 2026 నాటికి నక్సల్స్ రహిత్ దేశాన్ని ఆవిష్కరిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రతినబూనింది. ఈ క్రమంలో యాంటీ నక్సలైట్ ఆపరేషన్లు విస్తృతంగా జరుగుతున్నాయి.

## చెరువులు కబ్జా చేస్తే ఎంతటి వారినైనా
## వదిలిపెట్టం : హైడ్రా కమిషనర్ రంగనాథ్

మొదటి పేజి తరువాయి

22 ఎకరాల 23 గుంటల విస్తీర్ణంలో ఉంది. ధర్మోజికుంట సర్వే నంబర్ 73లో 10 ఎకరాల 12 గుంటల విస్తీర్ణంలో ఉన్నట్లు తెలిపారు. కానీ ఇక్కడ గొల్లవాని కుంటను పూర్తిగా ధ్వంసం చేసి భారీ భవనాలు నిర్మాణం చేపడుతున్నారు. దీంతో పాటు ధర్మోజికుంట ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లు ఆక్రమంచి నిర్మాణాలు చేపడుతున్న విషయాన్ని గుర్తించినట్లు ఆయన తెలిపారు. వాటిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ధర్మోజికుంటను ఆక్రమించే వారు ఎంతటివారైనా చర్యలు తప్పవన్నారు. ధర్మోజికుంటను పూడ్చివేస్తూ నిర్మాణం చేస్తున్నది ఎవరని కమిషనర్ అధికారులను ప్రశ్నించగా.. కాంగ్రెస్ ఎమ్మెల్యే బంధువులుగా వివరించారు. దీంతో రెండు రోజులలో ప్రహరీ నిర్మాణం తొలగించి చెరువులో వేసిన మట్టిని ఎత్తివేయించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు అసలత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సినిమా షూటింగ్‌లకూ వందే భారత్ రైలు..
## తొలిసారిగా చిత్రీకరించిన దర్శకుడు ఇతడే

మొదటి పేజి తరువాయి



దీనిలో అనేక సన్నివేశాలను చిత్రీకరించారు. ముందుగా ముంబై %-% అహ్మదాబాద్ మార్గంలో నడిచే రెండు వందే భారత్ రైళ్లలో ఒకటి బుధవారం తిరగదని ప్రయాణికులకు వెస్టన్ రైల్వే (డబ్ల్యూ ఆర్) అధికారులు తెలియజేశారు. అనంతరం రైల్వే స్టేషన్ లో షూటింగ్ చేశారు. షూటింగ్ ల ద్వారా రైల్వేకి భారీగా ఆదాయం వస్తుంది. ఇలాంటి వాటిని నాన్ ఫేర్ బాక్స్ ఆదాయం అని పిలుస్తారు. వెస్టన్ రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సినిమాల చిత్రీకరణ ద్వారా ఎక్కువ మొత్తంలో సంపాదిస్తోంది. ప్రస్తుతం జరిగిన వందే భారత్ రైలు చిత్రీకరణతో దాదాపు రూ.23 లక్షల రూపాయలు వచ్చినట్టు తెలుస్తోంది. సినిమాలకు, రైలుకు అవినాభావ సంబంధం ఉంది. ప్రతి సినిమాలోనూ రైలుకు సంబంధించిన సన్నివేశం తప్పకుండా కనిపిస్తుంది. ఫైట్, హీరో హీరోయిన్ల పాటలు, హీరో స్నేహితుల కామెడీ, విలన్ల ఎంట్రన్స్.. ఇలా చాలా సన్నివేశాలు రైల్వే స్టేషన్లలో చిత్రీకరిస్తారు. రైలు కనిపించని సినిమాలు దాదాపు ఉండవని చెప్పవచ్చు. కొన్ని సినిమాలైతే మొత్తం రైలులోనే కొనసాగుతాయి. వాటిలో రైల్వే మెన్, గ్యాస్ లైట్, హీరోపంతి 2, బ్రీత్ ఇన్ టు షాడోస్, ఓఎంజీ 2, బేబీ డాల్, ఏక్ విలన్ రిటర్న్స్ తదితర వాటిని వెస్టలో న్ రైల్వేస్ ఆధ్వర్యంచిత్రీకరించారు. డైరెక్టర్ షూజిత్ సిర్కార్ సినిమాలకు ఎంతో ప్రత్యేకత ఉంటుంది. కథ, కథనం, పాటలు, సన్నివేశాలు ప్రేక్షకులను హత్తు కుంటాయి. ఆయన బాలీవుడ్ లో నిర్మాత, దర్శకుడిగా మంచి పేరు పొందారు. మూడు జాతీయ చలన చిత్ర అవార్డులు, రెండు ఫిల్మ్ ఫేర్ అవార్డులను గెలుచుకున్నారు. రొమాంటిక్ వార్ డ్రామా యహాన్ తో ఆయన దర్శకుడిగా ప్రవేశించారు.

# సూపర్ సిక్స్.. మోడీ ఫిక్స్ ?

మొదటి పేజి తరువాయి



అధికారం చేతిలో పడ్డాక టీడీపీ కూటమి వీటిలో ఎన్ని హామీలు నెరవేర్చింది అన్నది కూడా చర్చకు వస్తున్న విషయమే. సామాజిక పెన్షన్ పెంచారు. ఆ హామీ నెరవేరినట్లే. ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఏడాదికి మూడు అన్నారు. అది ఈ గత ఏడాది స్టార్ట్ చేశారు. అయింతే ఇంకా ఇవ్వాల్సినవి ఉన్నాయి. అయితే వాటికి అదిగో ఇదిగో ముహూర్తం అంటూ చెబుతూ వస్తున్నారు. అయితే విశాఖలో జరిగిన మోడీ సభలో చంద్రబాబు మాట్లాడుతూ అనేక విషయాలు ప్రస్తావించారు. గత అయిదేళ్ల వైసీపీ పాలనలో ఏపీ సర్వనాశనం అయింది అని ఆయన విమర్శించారు. తాము అధికారంలోని వస్తే అభివృద్ధి సంక్షేమం రెండూ జాగ్రత్తగా చేస్తామని ప్రజలు ఓటేశారు అన్నారు. ఆ విధంగానే తమ పాలన సాగుతోందని అన్నారు. అభివృద్ధి విషయంలో ఆరేడు నెలల కాలంలోనే ఎన్నో విజయాలను సాధించామని చెబుతూ వచ్చిన చంద్రబాబు హామీలు కూడా నిలబెట్టుకుంటామని అన్నారు. అదే సమయంలో సూపర్ సిక్స్ హామీలను అమలు చేసే బాధ్యత ఎండీయే దే అని స్పష్టం చేశారు. వేదిక మీద ప్రధాని మోడీ ఉండగానే బాబు ఇంత క్లారిటీగా ఈ విషయం చెప్పారు. దాంతో ఇదే ఇపుడు రాజకీయ చర్చకు కారణం అవుతొంది. ఏపీలో చూస్తే ఖజనాలో నిధులు లేవు. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చడం అంటే బడ్జెట్ లోకి కొత్తాగా మరో లక్ష కోట్లను అదనంగా భారం మోపడమే అవుతుంది. అసలే అప్పులతో ఉన్న ఏపీకి ఇది అసలు భరించలేని భారమని అంటున్నారు దాంతో ఏమి చేయాలి అంటే హామీలను అలా పక్కన పెట్టాలి. అది రాజకీయంగా ఇబ్బందిని కలిగించే పరిణామం అవుతుంది. అందుకే కేంద్రం ఇచ్చే సాయం మీదనే ఏపీ ఆశలు పెట్టుకుంది. అప్పులకు ఉదారంగా పచ్చ జెండా ఊపకుండా స్పెషల్ గ్రాంట్స్ కిందనో లేదా ప్రత్యేక నిధుల కిందనో ఏదో విధంగా కేంద్రం ఏపీకి సాయం అందిస్తే అపుడు రాష్ట్రం నెమ్మదిగా ఈ హామీల అమలుకు ముందుకు కదలవచ్చు. మరి ఆ విధంగా చేయాలన్నదే బాబు ఆలోచన అని అంటున్నారు. అందుకే సభా వేదిక మీద ప్రధాని మోడీ ఉండగానే ఆయన సూపర్ సిక్స్ హామీలు అన్నవి టీడీపీ బాధ్యత కాదు ఎన్డీయేది అని స్పష్టంగా చెప్పారని అంటున్నారు. నిజానికి ఈ హామీల వల్ల ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చింది. ఇక్కడ ఎంపీల మద్దతుతో కేంద్రంలో మూడవసారి మోడీ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేశారు. అంటే ఈ హామీల ఫలాలను బీజేపీ కూడా అందుకున్నది అని తర్కానికి అందేలాగా ఆలోచన చేయవచ్చు. ఇక ఏపీలో ప్రభుత్వాన్ని టీడీపీ ప్రభుత్వం అని అనడం లేదు ప్రధాని సైతం సభా వేదిక మీద ఎన్డీయే ప్రభుత్వం అని చెబుతున్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ అని అంటున్నారు. మరి ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం ఉంది. హామీలు అయినా అభివృద్ధి కార్యక్రమాలు అయినా కేంద్రం సహకారం అందిస్తేనే తప్పకుండా అమలు అవుతాయి. మరి ఆ విధంగా చేయాలని బాబు చెప్పకనే చెప్పారని అమలు అలా మోడీని ఫిక్స్ చేశారని అంటున్నారు. మరి ఎన్డీయే ఎన్నికల మేనిఫేస్టోని చేతిలో పట్టుకోకుండా ఫోట దిగకుండా ఆనాడు ఏపీ బీజేపీ వ్యవహారాల ఇంచార్జి పక్కకు వెళ్లారు.మరి ఇపుడు సూపర్ సిక్స్ హామీల విషయంలో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కేంద్ర ప్రభుత్వం ఏ మేరకు సాయం ఇస్తుంది ఏ మేరకు అండగా నిలుస్తుంది అంటే ఆలోచించాల్సిన విషయమే అని అంటున్నారు.

## ఎన్ని ఎకరాలున్నా రైతుభరోసా, వాళ్లకు కూడా పెట్టుబడి సాయం.. భట్టి విక్రమార్క ఫుల్ క్లారిటీ

హైదరాబాద్ : తెలంగాణలో రైతు భరోసా పథకాన్ని జనవరి 26వ తేదీ నుంచి అమలు చేయనున్నట్టు ప్రకటించగా.. ఇప్పుడు అన్నదాతల్లో రకరకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో రైతు భరోసాకు సీలింగ్ పెడతామని ప్రభుత్వం ప్రకటించగా.. మరి ఎన్ని ఎకరాల వరకు పెట్టుబడి సాయం అందిస్తారన్నది చాలా మందిలో ఉన్న ప్రశ్న. ఈ క్రమంలో.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన ప్రకటన.. చాలా మందిలో ఉన్న అనుమానానికి క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది.

భట్టి విక్రమార్క ఫుల్ క్లారిటీ

తెలంగాణ రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు భరోసా పథకానికి రేవంత్ రెడ్డి సర్కార్ ముహూర్తం ఖరారు చేసిన సంగతి తెలిసిందే. జనవరి 26వ తేదీన రైతు భరోసా పథకాన్ని ప్రారంభించి.. ఒక్కో ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున అన్నదాతల అకౌంట్లలో జమ చేయనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సాగు చేసే ప్రతి ఎకరానికి రైతు భరోసా పెట్టుబడి సాయం అందిస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అయితే.. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు డబ్బులు పక్కదారి పట్టాయని.. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ స్థలాలకు కూడా పెట్టుబడి సాయం అందించారని, ఈ పథకం ద్వారా పెద్ద పెద్ద భూస్వాములే లాభపడ్డారంటూ పెద్దఎత్తున ఆరోపణలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఈసారి రైతు భరోసా పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని పదే పదే చెప్తూ వస్తోంది. ఈ మేరకు.. కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి




క్షేత్రస్థాయిలో స్థానికులు, రైతులతో మాట్లాడి.. విధివిధానాలు రూపొందించింది కూడా. ఈ క్రమంలో.. మరి రైతుభరోసా కింద పెట్టుబడి సాయం ఎవరెవరికి ఇస్తారు..? ఎన్ని ఎకరాల వరకు ఇవ్వనున్నారు..? ఇలా రకరకాల ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. అయితే.. గతంలో రైతుబంధుకు ఎలాంటి ల్యాండ్ సీలింగ్ లేక పోవటం వల్ల సన్న, చిన్నకారు రైతులకంటే భూస్వాములకే లాభం చేకూరిందంటూ పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఈ మేరకు పథకానికి సీలింగ్ పెట్టాలని కూడా రేవంత్ సర్కార్ గతంలో యోచించింది. అయితే.. ఐదెకరాల వరకు ఇవ్వాలా.. పది ఎకరాల వరకు ఇవ్వాలా.. అన్నది కూడా చర్చించి నిర్ణయం తీసుకుంటామని గతంలో ప్రభుత్వ పెద్దలు చెప్పిన మాట. దీంతో.. ప్రస్తుతం పథకం అమలుకు ప్రకటన వెలువడిన నేపథ్యంలో.. ఎన్ని ఎకరాలున్నవారికి రైతు భరోసా ఇస్తారన్న క్లారిటీ లేక అన్నదాతల్లో గందరగోళం నెలకొంది. ఈ సందర్భంగా.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. వనపర్తి జిల్లాలో పర్యటించిన భట్టి విక్రమార్క.. రేవల్లి మండలం తల్పనూరు గ్రామంలో 33/11 కే వీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి విక్రమార్క.. రైతు భరోసా పథకం గురించి శుభవార్త వినిపించారు. జనవరి 26 నుంచి అన్నదాతల అకౌంట్లలో ఎకరానికి 12 వేల రూపాయల.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్టు భట్టి ప్రకటించారు. అయితే.. రైతు భరోసా కొందరికే వస్తుందటా అంటూ కొందరు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నారని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరికీ రైతు భరోసా ఇస్తామని ధైర్యంగా చెప్పాలని కార్యకర్తలకు సూచించారు. సాగు చేసే ప్రతీ ఎకరానికి రైతు భరోసా ఇస్తామన్నారు. ఎన్ని ఎకరాల సాగు భూమి ఉన్నా.. అన్ని ఎకరకాలకు పెట్టుబడి సాయం అందిస్మాని క్లారిటీ ఇచ్చారు. రైతు భరోసా పథకం కింద.. రూ.8400 కోట్లు అన్నదాతల అకౌంట్లలోకి వెయ్యబోతున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు.

## ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ... ఆ ట్రైన్ ప్రత్యేకతలేంటి?

మొదటి పేజి తరువాయి

అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. విదేశాంగ శాఖ ప్రకారం.. రైలు టూరుకు చెందిన అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆయా దేశాల నుంచి ఇండియాకు వచ్చే ప్రవాసీల రిటర్న్ విమాన ఖర్చులో 90 శాతం కూడా ప్రభుత్వమే పెట్టుకోనున్నది. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హోటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.

## ఇలా కూడా మోసం చేస్తారా? .. పెళ్లి వేదికల పేరుతో
## 17 జంటలను మోసం చేసిన భారత సంతతి మహిళ

న్యూఢిల్లీ : ఒకే రోజు ఒకే కళ్యాణ మండపాన్ని ఏకంగా 17 జంటల వివాహాలకు బుక్ చేసింది ఓ కిలాడీ లేడీ. వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో సొమ్ము కూడా వసూలు చేసింది. అంతా సిద్ధం.. పెళ్లి చేసుకోవడమే తరువాయి... అని భావించి కళ్యాణ వేదిక వద్దకు చేరుకున్న జంటలకు దిమ్మ తిరిగే షాక్ తగిలింది. వేదిక నిర్మానుష్యంగా ఉండడమే కాకుండా కనీసం విద్యుత్, నీటి సౌకర్యాలు కూడా లేవని తెలిసి అందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు. అనూహ్య పరిణామంతో జంటల పెళ్లిళ్లు కూడా రద్దయ్యాయి. ప్రిలిన్ మోహన్‌లాల్ అనే భారత సంతతి మహిళ దక్షిణాఫ్రికాలో ఈ ఘరానా మోసాలకు పాల్పడినట్టు తేలింది. ఆమెకు ఏమాత్రం సంబంధం లేని ఒక ఫంక్షన్ హాల్ పేరు చెప్పి ఈ మోసాలకు పాల్పడినట్టు నిర్ధారణ అయింది. తమకు ఎదురైన ఈ అవమానకర ఘటన విషయంలో తీవ్ర ఆగ్రహానికి గురైన ఓ జంట నిందిత మహిళ ప్రిలిన్ మోహన్‌లాల్ జాడను గుర్తించాలంటూ గతేడాది డిసెంబర్‌లో ప్రైవేటు భద్రతా సంస్థ 'రియాక్షన్ యూనిట్ సౌతాఫ్రికా'ను (ఆర్‌యూఎస్‌ఏ) ఆశ్రయించింది. దీంతో, ప్రిలిన్ భండారం మొత్తం బయటపడింది. నిందితురాలిని ఇదివరకే గుర్తించినప్పటికీ మంగళవారం అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టిన తర్వాత ఫేస్‌బుక్ వేదికగా వివరాలు ఆర్‌యూఎస్‌ఏ అధికారులు వెల్లడించారు. ప్రిలిన్ మోహన్‌లాల్ వయసు 53 సంవత్సరాలని, ఆమె ఒక బహిష్కృత న్యాయవాది అని, మోసాలకు పాల్పడిన ట్రాక్ రికార్డు ఆమెకు ఉందని చెప్పారు. కాగా, తాను ఎలాంటి మోసాలకు పాల్పడలేదని ప్రిలిన్ మోహన్‌లాల్ చెబుతోంది. వ్యాపారపరంగా తాను సంక్లిష్టమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, వివాహాలు రద్దు చేసుకున్న జంటలకు తిరిగి డబ్బులు చెల్లించడానికి ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. డబ్బులు పూర్తి వాపసు చేస్తానంటూ అన్ని జంటలకు లేఖలు రాశానని ఆమె అంటోంది. అక్టోబర్‌లో డబ్బులు చెల్లించాల్సి ఉన్నా సకాలంలో చెల్లించలేకపోయానని ఆమె పేర్కొంది. మొత్తం తొమ్మిది జంటల నుంచి 60,000 రాండ్స్ తీసుకున్నట్టు చెప్పారని స్థానిక మీడియా పేర్కొంది.

## రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు
## ఏసీబీ కోర్టు అనుమతి



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు అనుమతించింది. ఈ నెల 13 నుంచి 23వ తేదీ వరకు రేవంత్ రెడ్డి ఆస్ట్రేలియా, సింగపూర్, దావోస్ లకు వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆయన తన పర్యటనకు అనుమతించాలని కోరుతూ ఏసీబీ కోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్ ను విచారించిన కోర్టు ఆయన పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. కేసు నేపథ్యంలో ఆయన తన పాస్ పోర్టును ఏసీబీ కోర్టుకు అప్పగించారు. విదేశీ పర్యటనల నేపథ్యంలో తన పాస్ పోర్టును ఆరు నెలల పాటు తనకు అప్పగించాలని కోర్టును కోరారు. రేవంత్ రెడ్డి అభ్యర్థనను అంగీకరించిన కోర్టు... జులై 6వ తేదీ లోగా పాస్ పోర్టును తిరిగి అప్పగించాలని ఆదేశించింది.

## కేసీఆర్ నాయకత్వంలో నిబద్ధతతో
## ఎక్కడా పైసా అవినీతికి తావులేకుండా పని చేశా...

మొదటి పేజి తరువాయి

తెలంగాణ భవన్‌లో ఆయన కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'గత పది సంవత్సరాల్లో పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ సాధించిన మన నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో నిబద్ధతతో ఎక్కడా పైసా అవినీతికి తావులేకుండా పని చేశానని విచారణలో ఏసీబీ అధికారులకు చెప్పాను. ఏసీబీ అధికారులు 82 ప్రశ్నలు అడిగారు. కాకపోతే పాడిందే పటరా అన్నట్టు అడిగిందే అడుగుడు తప్ప కొత్త విషయం లేదు. రేవంత్‌రెడ్డి బలవంతంగా కేసు పెట్టించాడని వాళ్లకు అర్థమైంది. అధికారులు కూడా ఇబ్బందిపడుతున్నరు. ఎందుకంటే కేసులో విషయం లేదు' అన్నారు.

**వంద కేసులు పెట్టినా ఎదుర్కొంటాం..**

'ఫార్ములా-ఈ రేస్ ఈవెంట్‌ని హైదరాబాద్‌లోనే ఉంచాలి. కష్టపడి తొలిసారి భారత్‌కు మొదటిసారి తీసుకువచ్చాం. ఇక్కడ ఉంటేనే మన రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, భవిష్యత్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు హైదరాబాద్, తెలంగాణను ఒక ప్రధాన స్థావరంగా చేయాలని ఒక విజన్‌తో చేసిన పనితప్ప మరొకటి లేదు. పైసలు, అవినీతి లాంటి గలీజు పనులు రేవంత్‌రెడ్డి చేస్తడు తప్ప మేం చేయం. మాకు ఆ ఖర్మ పట్టలేదని కుండబద్దలు కొట్టినట్లు వాళ్లకు చెప్పిన. మీరు ఎన్నిసార్లు పిలిచినా వస్తానని, ఇబ్బంది లేదని చెప్పాను. వారికి ఒక విజ్ఞప్తి చేశాను. కేసు పెట్టారు, విచారణ చేస్తున్నారు పర్వాలేదు. ఇలాంటివి వంద కేసులు పెట్టినా ఎదుర్కొంటం. మీ ప్రభుత్వం, మీరు ఎన్ని కేసులు పెట్టినా.. ఎన్ని రకాల ప్రయత్నం చేసినా.. కేసీఆర్ సైనికులుగా మేం మాత్రం ఖచ్చితంగా ఈ సంవత్సరం మొత్తం ప్రజా సమస్యల గురించే మాట్లాడుతాం.. మీరు ఎత్తగొట్టిన రైతుభరోసా, మీరివ్వని రూ.4వేల పెన్షన్ గురించి మాట్లాడుతాం. ఇస్తానని చెప్పి మోసం చేసిన మహాలక్ష్మి రూ.2500 గురించి మాట్లాడుతాం. ఇస్తానని చెప్పిన 2లక్షల ఉద్యోగాల విషయంలో మా పిల్లల గురించి మాట్లాడుతం. కచ్చితంగా ప్రతి సమస్యను, ఆరు గ్యారంటీలు, 420 హామీలపై మాట్లాడుతాం. ఇలాంటి కేసులు వంద కేసులు పెట్టినా.. మాట్లాడడం వదిలిపెట్టమని చెప్పా'నని కేటీఆర్ పేర్కొన్నారు.

## హ్యూమన్ సైకాలజీ తెలియదా?

మొదటి పేజి తరువాయి



అనిత, సత్యకుమార్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఘటనకు గల కార ణాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసు కున్నారు. టీటీడీ ఈవో, జేఈవో, జిల్లా కలెక్టర్, ఎస్పీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి అదుపులోనే ఉందని, గేటు తీసిన తర్వాతే తొక్కిసలాట జరిగిందని టీటీడీ ఈవో చెప్పగా... హ్యూమన్ సైకాలజీ ఎలా ఉంటుందో తెలియదా? అని ప్రశ్నించారు. 2 వేల మంది పట్టే స్థలంలో 2,500 మందిని ఎలా ఉంచారని అడిగారు. పరిమితికి మించి భక్తులను ఎలా అనుమతించారని ప్రశ్నిం చారు. విధులు కేటాయించిన పోలీసు అధికారికి ముందస్తుగా ఎలాంటి జాగ్రత్తలు చెప్పారని ప్రశ్నిం చారు. ఇంత అధికార యంత్రాంగం ఉండి కూడా టికెట్ల పంపిణీ సరిగా ఎందుకు చేయలేకపోయారని అడిగారు. భక్తుల రద్దీ పెరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఘటనాస్థలానికి అంబుటే దాన్ని అడ్మినిస్ట్రేషన్ అంటారని... ప్రమాదం జరిగిన తర్వాత లెన్స్ ఎన్ని గంటలకు వచ్చిందని అడిగారు. ఏమీ జరగక ముందే చర్యలు తీసుకుంఎంత చేస్తే మాత్రం ఏం ఉపయోగమని అన్నారు.దే భవిష్యత్తులో ఇలాంటి ఘటన మరోసారి జరగకుండా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు అన్నారు. పద్ధతి ప్రకారం పని చేయాలని, పద్ధతి ప్రకారం పని చేయడాన్ని నేర్చుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమాషా అనుకోవద్దు అని మండిపడ్డారు. బాధ్యత తీసుకున్నవారు ఆ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని అన్నారు.

శుభోదయం

## ఘనంగా మండలంలో సోంపాలెం నాగభూషణం జన్మదిన వేడుకలు

## భారీగా హాజరైన టీడీపీ తెలుగు తమ్ముళ్లు, జనసేన నాయకులు



తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర. (శుభోదయం న్యూస్) : తనకల్లు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రిలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు సోంపాల్యం నాగభూషణం పుట్టినరోజును పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్డు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్లో బీసీ నాయకుడు హరి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ తనకల్లు ఎస్సీ కాలనీలో బిజెపి యువ నాయకులు సురేష్, నరేష్ అధ్వర్యంలో కేక్



కట్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలు చేసి సంబరాలు జరుపుకున్న మహాకూటమి నాయకులు. అనంతరం కొక్కంటి క్రాస్ లోని టిడిపి యువజన నాయకులు గౌనోరి గోపి ఇంటిదగ్గర నియోజకవర్గ బీసీ సీనియర్ నేత జిల్లా నాయకులు సంపంగి గోవర్ధన్ పలువురు నాయకుల సమక్షంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, అనంతరం బాణాసంచా పేలుస్తూ తమ అభిమాన స్నేహితుడు సోంపల్లి నాగభూషణం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా బిసి నాయకులు మాట్లాడుతూ :- గత కొన్ని సంవత్సరాల నుండి టిడిపి పార్టీకి సేవ చేస్తూ పార్టీకి అన్ని విధాలుగా అండదండలుగా నిలుస్తూ మండలంలోని 17 పంచాయతీలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ పార్టీక సేవ చేసిన నాగభూషణం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎంతో ఆనందంగా గడిపామని భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి మేము హాజరయ్యామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ కె.వి రమణ, రజక సాధికార కమిటీ అధ్యక్షులు మీరాశి వేమ నారాయణ, హాస్పిటల్ కమిటీ నెంబర్ శ్రీనివాసులు, జంబులింగేశ్వర కమిటీ చైర్మన్ వెంకటరమణ, సుబ్బారెడ్డి,కృష్ణారెడ్డి,ఓబులేసు, కదిరప్ప, రంగప్ప,మునిస్వామి, నాయి బ్రాహ్మణ రమేష్, హరి,షాహిర్ భాష, రైతు సంఘం రమణ, బిజెపి నాయకులు సురేష్,నరేష్,బీసీ సంఘం నాయకులు సంపంగి గోవర్ధన్,మండల బీసీ సంగం నాయకులు కనికొండ నరసింహులు,అశోక్, వెంకటేష్,శ్రీనివాసులు, వెంకటేష్,గంగులమ్మ, రమణమ్మ,ఈశ్వరమ్మ, రమాదేవి,గంగన్న, రమణ,తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతీ సంప్రదాయాలను మరువకూడదు - పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : స్థానిక సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల, ఫాతిమా విద్యానికేతన్ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలను గురువారం నిర్వహించారు. సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో తెలుగింటి సంప్రదాయ పండుగ సంక్రాంతి వేడుకలను నిర్వహిస్తున్నట్టు ఆయా పాఠశాలల కరస్పాండెంట్ రెవ. ఫాదర్ పీటర్ పాపయ్య, డైరెక్టర్ ఏరువ ఫాతిమామర్రెడ్డి అన్నారు. పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వారు పండుగ సంస్కృతిలో భాగమైన పతంగుల పండుగను



ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సంక్రాంతి పండుగలో రంగవల్లులలో పాటు పతంగులు కూడా ముఖ్య పాత్ర వహిస్తాయన్నారు. అందమైన రంగవల్లులతో నేలకే కాదు ఆకాశంలోకి ఎగురవేసే సప్తవర్ణ శోభిత పతంగులతో నింగికి కూడా కళ తెచ్చిపెడుతుందన్నారు. పతంగులు ఎగరవేయటం వల్ల శారీరిక వ్యాయామంతో పాటు విద్యార్థుల్లోని సృజనాత్మను వెలికితీస్తుందన్నారు. ఆకాశంలో పక్షిలా విహరించే గాలిపటం మనకు ఎన్నో జీవిత పాఠాలను నేర్పిస్తుందన్నారు. మన లక్ష్యం ఎప్పుడు ఉన్నతంగా ఉండాలని, అప్పుడే పైకి ఎదగటం సాధ్యమవుతుందని చెబుతోంది. గాలిపటాన్ని ఎగరవేస్తున్నప్పుడు ఎలాగైతే పట్టుబిగిస్తామో అలాగే మన జీవితంపై కూడా పట్టు బిగించి ముందుకు సాగాలి. దిశను, వేగాన్ని నియంత్రించుకోవాలి. మరీ బిగబట్టినా.. లేదా అలా వదిలేసినా గాలిపటం కింద పడ్డట్టే జీవితం కూలిపోతుంది. ఆకాశంలో స్వేచ్ఛగా ఎగిరే పతంగికి గాలి, చెట్లు తదితర వాటితో సమస్యలు వచ్చినట్లే మనం కూడా జీవితంలో ఎదురయ్యే సమస్యలను భరిస్తూ వాటిని అధిగమించి ఎదగడానికి ప్రయత్నించాలన్నారు. ఆవరణలో విద్యార్థులు ఉత్సాహంగా పండుగ రాకను సూచించే పతంగులను ఉత్సాహంగా ఎగురవేశారు. ఎగిరే పతంగులతో నీలాకాశం కొత్త శోభ సంతరించుకుంది. కాగా ఫాతిమా విద్యానికేతన్ లో విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి భోగి మంటలు వేసి,రంగవల్లులతో ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. హరిదాసు కీర్తనలు, బొమ్మల కొలువు,గొబ్బెమ్మలు ఏర్పాటుచేసి నృత్యాలు చేశారు. భోగి పళ్ళు పోసి చిన్నారులను ఆశీర్వదించారు. సాంస్కృతిక ప్రదర్శన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలిసిన చింతల శ్రీనివాసులు రెడ్డి



వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ - వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): డక్కిలి వైఎస్ఆర్కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని విజయవాడలోని తాడేపల్లి క్యాంపస్ లో వెంకటగిరి నియోజవర్గ వైకాపా ఇన్చార్జి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో డక్కిలి మండలం వైయస్సార్ సిపి జెసిఎస్ కన్వీనర్ చింతల శ్రీనివాసులు రెడ్డి లు కలిశారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని, ఎవరు అధైర్య పడకుండా పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లవలసిన బాధ్యత మన అందరి మీద ఉందని, గెలుపు ఓటములు సహజమని మనకు మంచి రోజులు వస్తాయని ఉమ్మడి జిల్లా నేతలతో సమావేశం అయినా జగన్మోహన్ రెడ్డి మాట్లాడినట్లు చింతల శ్రీనివాసులు రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలాన



దోర్నాల రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా, దోర్నాల మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించిన మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్.మార్కెట్ యార్డ్ లో కళాశాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని మార్కెట్ యార్డ్, రెవిన్యూ అధికారులతో కలిసి పరిశీలించిన సబ్ కలెక్టర్.

## టంగుటూరులో హెూమ్ నీడ్స్ షో రూమ్ ప్రారంభించిన - మారి టైం బోర్డ్ చైర్మన్ సత్య



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి శుభోదయం న్యూస్ :- టంగుటూరు ట్రంకురోడ్డులోని శ్రీ బాలాజీ ఫర్నిచర్ హెూమ్ నీడ్స్ షోరూంను రాష్ట్ర మారి టైమ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ (సత్య) గురువారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు అందుబాటు రేట్లలో విక్రయిస్తూ ఈ షోరూం దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సందర్భంలో కొండపి నియోజకవర్గం ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు




తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు బెల్లం జయంత్ బాబు, కామని విజయకుమార్, బెజవాడ వెంకటేశ్వర్లు, ప్రముఖ వ్యాపారవేత్త మక్కెన హరిబాబు తదితరులు పాల్గొనడం జరిగింది. ఇదిలా ఉండగా షోరూం ప్రొప్రైటర్ గూడూరి శ్రీహరి మాట్లాడుతూ తమ షోరూమ్ నందు అన్ని రకాల గృహపకరణాలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఐటమ్స్ లకు ఎక్స్ఛేంజ్ అవకాశం ఉందని, హెూల్ సేల్ రేట్లకె రిటైల్ గా అమ్మబడునని, ఆన్లైన్ రేట్లకే అమ్మబడునని, అత్యంత సులభ తరంగా ఫైనాన్స్ సౌకర్యం కలదని, క్రెడిట్ డెబిట్ కార్డ్స్ మరియు ఈఎంఐ సౌకర్యం కలదన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క వినియోదారుడు ఉపయోగించుకోవాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జమ్ములపాలెం గ్రామానికి సంబంధించిన టిడిపి నాయకులు మక్కెన వెంకట్రావు, క్రొత్తపల్లి వెంకటేశ్వర్లు తదితరులు మరియు పెద్ద సంఖ్యలో పట్టణ వినియోగదారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## వేములపాడు పాఠశాలలో ముగ్గుల పోటీలు



యాడికి, జనవరి 09 మండల రిపోర్టర్ - బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్): మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల 2 యందు సంక్రాంతి పండుగ సందర్భంగా ముందు గా ముగ్గుల పోటీలు కాలనీ వాసులు ఐన మహిళల కు ఏర్పాటుచేయడము జరిగింది.తెలుగు వారి పవిత్రమైన పండుగ ఐన సంక్రాంతి విశిష్టత గురించి తెలియపరచడానికి, తెలుగు వారి యొక్క గొప్ప తనము తెలియ చేస్తూ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం ఆధునిక ప్రపంచం లో పాత తరము సంప్రదాయము లు గుర్తు చెయ్యాలని ఈ పోటీలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారికి మొదటి బహుమతిగా పట్టుచీర కళావతి, రెండవ బహుమతి నాగవేణి, మూడవ బహుమతి అదిలక్షుమ్మ, నాల్గవ బహుమతి మౌనిక లు గెలుపొందారు. పోటీల్లో పాల్గొన్న అందరికీ కాన్సిలేషన్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం నకు బహుమతుల దాత గా రామచంద్రారెడ్డి ఆర్థిక సహాయం అందించారు.మండలవిద్యాధికారి కాశప్ప మాట్లాడుతూ పిల్లలను రెగ్యులర్ గా స్కూల్ కి పంపి మంచిగా చదివించాలని చెప్పారు.ఈ కార్యక్రమం లో మండలవిద్యాధికారి కాసప్ప సచివాలయం మహిళా పోలీసు దివ్య, ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ శ్రీ నిధి, పాఠశాల కమిటీ చైర్మెన్ గడ్డం బాలాజీ, వైస్ చైర్మన్ వరలక్ష్మి, స్థానిక వార్డు సభ్యుడు కుళ్ళాయప్ప సిఅర్పి నరేంద్రబాబు పాఠశాల ప్రధానోధ్యాయులు రవీంద్ర, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ మరియు విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు..

## ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన క్రీడా నైపుణ్య పోటీలు!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- విద్యార్థులకు క్రీడల పట్ల నైపుణ్యాన్ని పెంపొందించే క్రమంలో భాగంగా మండల పరిధిలో తూర్పు నాయుడుపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయ సిబ్బంది గురువారం బాలికలకు ముగ్గుల పోటీలతో పాటు బాలురకు కబడి వాలీబాల్ జంప్ రోప్ తదితర క్రీడలు నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఎన్ వి సుధారాణి వారి ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## సంక్రాంతి సంబరాలు సంప్రదాయానికి ఆనవాలు : ఎంపీడీవో



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగల విశిష్టతను భావితరాలకు చాటేలా నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు సంప్రదాయానికి ఆనవాలు అని ఎంపీడీవో సరోజినీ దేవి అన్నారు. మండల కేంద్రం ఆల్ఫోర్స్ పాఠశాలలో గురువారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. పాఠశాల



నిర్వాహకులు గొంటు సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు పాఠశాల మైదానంలో రంగురంగులతో సంక్రాంతి ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పేర్చి సుందరంగా తీర్చిదిద్దారు. విద్యార్థులు ఆటపాటలతో, హరిదాసు వేషధారణతో సంక్రాంతి పండుగకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ సంబరాలను నేటితరం యువతరంలో కనుమరుగవుతున్న సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసే ఉద్దేశంతో కొన్ని పాఠశాలలు తమ విద్యార్థులతో ముందుగానే జరుపుకుంటుండటం హర్షదాయకమన్నారు. సంక్రాంతికి చేసే పిండివంటలు, కోడి పందాలు, ముగ్గులు, హరిదాసులు, గంగిరెద్దులు, భోగి మంటలు, పొంగలి ఏర్పాటుతో పాటు బుడబుక్కల వేషధారణలతో విద్యార్థులు అలరించారు.

## సమగ్ర బాలిక వికాసమే ఐసిడిఎస్ లక్ష్యం



అల్లూరు (శుభోదయం న్యూస్) : : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య కార్యక్రమంలో భాగంగా 18సంవత్సరాలువయస్సునిండి ఉండి, బడిమానివేసిన బాలికలనుగుర్తించి,వారిసమగ్ర అభివృద్ధేధ్యేయంగా పనిచేయాల్సినఅవసరంఎంతైనా ఉందని, ఆమేరకుమండలంలోని అంగన్వాడి, ఆరోగ్యసిబ్బంది, సచివాలయసిబ్బంది సమన్వయంతోపనిచేసి కిశోరి బాలికవికాసమే మహిళాశిశు






సంక్షేమశాఖలక్ష్యంగాముందుకు పోవాలని, అల్లూరుమండల పరిషత్ అభివృద్ధిఅధికారి రజినీకాంత్ పిలుపునిచ్చాడు. అల్లూరుమండలరెవెన్యూ కార్యాలయంసమావేశ మందిరంలోగురువారం నిర్వహించినమండలస్థాయి బాలికవికాసం ఒకరోజుశిక్షణా కార్యక్రమంలోఆయనమాట్లాడారు. స్థానికమండలవిస్తరణాధికారి పెంచలవీరేంద్ర అధ్యక్షతన నిర్వహించినకార్యక్రమంలోకిశోరీ బాలికలుసమాజంలో ఎదుర్కొంటున్న లింగవివక్ష, సంపూర్ణఆహారంఆరోగ్యం, ఉపాధి నైపుణ్యాభివృద్ధి, లైంగిక వేధింపులు, మానవఅక్రమ రవాణా,ఆత్మరక్షణ, బాల్యవివాహాలనుఅరికట్టడం వంటిఅంశాలపై సిబ్బందికిశిక్షణ ఇచ్చారు. శిక్షణపొందినసిబ్బంది క్షేత్రస్థాయిలో పైఅంశాలపైకిశోరీ బాలికలకుఅవగాహన కలిగించాలన్నారు. పై కార్యక్రమంలో కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సౌజన్య, మండల వైద్యాధికారి నవీన్ కుమార్, మండలవిద్యాశాఖఅధికారి రవీంద్రనాథ్, ఏఎస్ఐ మరియదాసు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాజేశ్వరి, కోటేశ్వరి, వైద్యఆరోగ్యశాఖ,సచివాలయ సిబ్బంది, అంగన్వాడికార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## కమ్మి శెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



లింగసముద్రం సురేష్ (శుభోదయం న్యూస్): సంక్రాంతి సంతోషాలు, భోగభాగ్యాలు అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని హెచ్ఎం మాధవరావు కోరారు.శ్రీ కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాజమాన్యం



ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు సిబ్బంది కలిసి సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు రంగవల్లులను తీర్చిదిద్దారు. విద్యార్థులు గాలిపటాలను ఎగరవేసి సంక్రాంతికి స్వాగతం పలికారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, అందరూ కలిసి భోగిమంటలు వేసి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగ అయిన సంక్రాంతిని అందరూ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఈ నూతన సంవత్సరంలో అందరి జీవితాల్లో భోగి వెలుగులు,సంక్రాంతి సంతోషాలు,కనుమ పండుగల భోగభాగ్యాలు కలగాలని కోరుకున్నారు.విద్యార్థులు చదువుల్లో విశేషంగా రాణించాలని తల్లిదండ్రులతో పాటు విద్య నేర్పిన స్కూలుకు కూడా మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ నెంబర్ బి పద్మావతి మాట్లాడుతూ పండగ అందరూ ఆనందంగా జరుపుకోవాలని అలాగే పెద్దలను గౌరవించాలని ఈ పండుగ యొక్క ఉద్దేశమని అందరూ మంచిగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం ఎంపీడీవో కట్ట శ్రీనివాసరావు ఎంఈఓ శివకుమార్ , సిడిపిఓ, ఏపీఎం మరియు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు అందరూ పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలకు ముస్తాబవుతున్న బలిజపాలెం మండల స్థాయి క్రికెట్, ముగ్గుల పోటీలు...



లింగసముద్రం సురేష్ (శుభోదయం న్యూస్ ): కందుకూరు నియోజక వర్గం లోని మండల కేంద్రము అయిన లింగసముద్రం గ్రామ పంచాయితీ లోని మజరా బలిజపాలెం గ్రామం సంక్రాంతి సంబరాలకు సిద్ధం అవుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం బలిజపాలెం గ్రామంలో శ్రీమతి అండ్ శ్రీ మైల. చెన్నయ్య, కాంతమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు మైల.కేశవరావు(న్యాయవాది),మైల.చెన్న కేశవ ప్రసాద్ (వ్యాపార వేత్త) ల ఆద్వర్యంలో లింగ సముద్రం మండల స్థాయి క్రికెట్ పోటీలు ఈ నెల 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. మొదటి బహుమతి గా 10,116 రూపాయలు, రెండో బహుమతిగా 7,116 రూపాయలు, మూడో బహుమతిగా 5,116 రూపాయలను ప్రైజ్ మనీ గా అందిస్తున్నారు. పోటీలలో ప్రవేశం కోసం 200 రూపాయలను ఎంట్రీ ఫీజుగా నిర్ణయించారు. అంతే కాకుండా బలిజపాలెం గ్రామానికి చెందిన శ్రీమతి అండ్ శ్రీ అడపా వెంకయ్య - పుల్లమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో మండల స్థాయి ముగ్గుల పోటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ పోటీలలో విజేతలయిన వారికి ప్రథమ బహుమతిగా 10,116 రూపాయలు, రెండో బహుమతిగా 7,116 రూపాయలు, మూడో బహుమతిగా 5,116 లను అందజేస్తున్నారు. ఈ పోటీలను బలిజపాలెం బస్టాండు సమీపంలో ఈ నెల 12, 13వ తేదీలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొనే మహిళలకు స్పెషల్ హ్యాంపర్ బహుమతు లను శ్రీ బాలాజీ మహేంద్ర ట్రాక్టర్స్, ఒంగోలు వారిచే అందించ బడును. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు భోజన సదుపాయాన్ని కూడా బహుమతి ప్రధాతలు ఏర్పాటు చేశారు. బలిజపాలెం గ్రామంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ మాటూరి. శ్రీనివాసులు ఆద్వర్యంలో గ్రామ పెద్దలు, యువతీయువకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. క్రికెట్ పోటీలు ఉల్లాసంగా, ఉత్సాహంగా,ఘనంగా నిర్వహించేందుకు వీలుగా రెండు రోజుల నుంచి క్రీడా మైదానం పనులను గ్రామ యువకులు పర్యవేక్షిస్తున్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా ఈ నెల 13వ తేదీన భోగి రోజున కల్చరల్ ప్రోగ్రాం, 14వ తేదీన సంక్రాంతి సందర్భంగా చిన్నారులచే డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం,15వ తేదీన కనుమ సందర్భంగా పాట కచ్చేరి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మకర సంక్రాంతి సంబరాల్లో భాగంగా బలిజపాలెం గ్రామంలో నిర్వహించే క్రికెట్ పోటీలు, ముగ్గుల(రంగ వల్లులు) పోటీలలో పాల్గొనదలచిన ఉత్సాహవంతులు, క్రీడాకారులు,మహిళలు పూర్తి వివరాల కోసం బింకం. చెంచు రత్నం, సెల్ నెంబర్ 7075601464 నందు సంప్రదించాలని గ్రామస్తులు తెలిపారు.

## సత్యన్న సేన ఆధ్వర్యంలో పదవ తరగతి మోడల్ పేపర్లు పంపిణీ



తనకల్లు మండల రిపోర్టర్. రవీంద్ర (శుభోదయం న్యూస్): శ్రీ సత్య సాయి జిల్లా తనకల్లు మండలం కోటపల్లి పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయులచే రూపొందించబడిన మెటీరియల్ విద్యార్థులకు సత్యన్న సేన సభ్యులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సంకు వెంకట రమణ ,పాఠశాల ఉపాధ్యాయులు , నాయకులు గణేష్,బాలకృష్ణ అలాగే సత్యన్న సేన సభ్యులు పాల్గొనడం జరిగింది.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతి



తనకల్లు మండల రిపోర్టర్. రవీంద్ర (శుభోదయం న్యూస్):ప్రాంతీయ వ్యత్యాసాలు తొలగించి ఆంధ్రప్రదేశ్ లోని వాల్మీకి బోయలను తిరిగి ఎస్టీ జాబితాలో పునరుద్దీకరణ గావించాలని రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ శోభా సువర్ణమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గతంలో మద్రాసు రాజధాని సమయంలో ఆంధ్రప్రదేశ్ లో వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించి కొనసాగే వారిని కారణాలు లేకుండా 1956-57 సంవత్సరములో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వాల్మీకులను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించడం అన్యాయం అన్నారు. పక్క రాష్ట్రాలలో వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తిస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇందుకు నిదర్శనం ఇప్పటికీ కర్ణాటక రాష్ట్రం బళ్ళారి ప్రాంతంలో మన వాల్మీకి ఆడబిడ్డలను వివాహం చేసుకుంటే వారికి కూడా కర్ణాటక రాష్ట్రం ఎస్టీ గా గుర్తింపు కల్పిస్తున్నదన్నారు. ఇలా పక్క రాష్ట్రాలలో వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించినప్పుడు మన రాష్ట్రంలో కూడా ఎస్టీలుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఆనంద్, మేకల శివప్రసాద్, ప్రమీల, రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు వాల్మీకి అశోక్, శంకర, సుధాకర అశోక్ నారాయణస్వామి మధు తదితరులు పాల్గొన్నారు.

## వాగుపల్లి మెగా క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : నూతన సంవత్సరం మరియు సంక్రాంతి సందర్భంగా వాగుపల్లి వైసిపి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాగుపల్లి మెగా క్రికెట్ టోర్నమెంట్ ను వైసీపీ నాయకులతో కలిసి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. ఈ సందర్భంగా వైసీపీ



ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి మరియు శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని తెలిపారు..ఆటల్లో గెలుపు ఓటములు సహజం అని అందరూ క్రీడా స్ఫూర్తితో మెలగాలన్నారు. ముందుగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తన చిన్ననాటి రోజులు గుర్తు చేసుకుంటూ బ్యాటింగ్ బౌలింగ్ చేసి అందరిని అలరించారు..ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు గుంటక తిరుపతిరెడ్డి,పెద్దిరెడ్డి ఓకేరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం,వాగుపల్లి సర్పంచ్ మూలే గోవింద రెడ్డి,వైసీపీ యువ నాయకులు మూలే గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సురేష్ బాబు,చిన ఇర్లపాడు సర్పంచ్ ముద్దా బాబు, సూరసాని మోహన్ రెడ్డి, ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి,రవి, సంగు వెంకటేశ్వర రెడ్డి,ఆవుల భాస్కర్ రెడ్డి,సంగు కృష్ణారెడ్డి,ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం,పల్నాటి భాస్కర్ రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి,నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,మడతల వెంకటేశ్వర రెడ్డి,దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి,మూలే రాజశేఖర్ రెడ్డి,కమిటీ సభ్యులు వీరంరెడ్డి బాబు,వెంకటేశ్వర రావు,నాగేంద్రబాబు,నరేష్, మాల్యాద్రి,మురళి, ప్రసంగి,మాబు, చిన్నమీరయ్య,మల్లికార్జున, కోటయ్య,నాగయ్య, ఆరోన్,ఏసు తదితరులు పాల్గొన్నారు..

## పింక్ లేక్ స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్ నూతనంగా ప్రారంభం,,



విజయవాడ జనవరి 9 (శుభోదయం న్యూస్):బందర్ రోడ్ లో పింక్ లేక్ హెయిర్ అండ్ స్కిన్ హాస్పిటల్ ప్రారంభించారు.పింక్ లేక్ హెయిర్ అండ్ స్కిన్ హాస్పిటల్ గురువారం బందర్ రోడ్ లోని ఎం అండ్ ఎం షోరూం వద్ద సెకండ్ ఫ్లోర్ లో తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.తొలిత ఆయన రిబ్బన్ కట్ చేసి క్లినిక్ ని ప్రారంభించారు. అనంతరం పింక్ లేక్ హెయిర్ అండ్ స్కిన్ కాస్మోటిక్ స్పెషలిస్ట్ మౌనిక మాట్లాడుతూ నేను బెంగళూరులో స్కిన్ అండ్ హెయిర్ ట్రైనింగ్ తీసుకున్నానన్నారు. నేను విజయవాడలో క్లినిక్ పెట్టాలని ఎప్పుడు నుంచి అనుకుంటున్నాను అన్నారు. గతంలో స్కిన్ అండ్ హెయిర్ ట్రీట్మెంట్కు కోసం బెంగళూరు హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లి అక్కడ ట్రీట్మెంట్ చేపించుకునేవారు. కానీ ఇప్పుడు మా పింక్ లేక్ స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్ కి బెంగళూరు హైదరాబాదు నుంచి మా క్లినిక్ కి డాక్టర్ రప్పించి ఇక్కడే ట్రీట్మెంట్ చేస్తామని ఆమె తెలిపారు. మా క్లినిక్ లో స్కిన్ అండ్ హెయిర్ సంబంధించి ప్రత్యేకంగా హెయిర్ ట్రీట్మెంట్ బట్టతల ఉన్నవారికి ప్రత్యేకంగా ట్రీట్మెంట్ చేయబడుతుందన్నారు. మా క్లినిక్ లో లేజర్ ట్రీట్మెంట్ ప్రెగ్నెంటేషన్ అలాగే పింపుల్స్ కి మొదలైనవి తక్కువ ఖర్చుతో చేస్తామని ఆమె తెలిపారు. ఒకసారి స్కిన్ ప్రాబ్లమ్స్ హెయిర్ ప్రాబ్లమ్స్ ఉన్నవారు మా క్లినిక్ విచ్చేసి మేము చెప్పే సూచనలు సలహాలు తీసుకొని నచ్చితే మా క్లినిక్ లో ట్రీట్మెంట్ చేపించుకోవాలని ఆమె కోరారు...

## ఉత్తమ లైన్మెన్ గా సుబ్బారెడ్డిని సన్మానం. జిల్లా సూపర్నెంటెడ్ ఇంజనీర్ రమణ



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్ ) : సిద్ధవటం టౌన్ లైన్మెన్ గా సుబ్బారెడ్డి అసిస్టెంట్ లైన్మెన్ గా సతీష్ రెడ్డి ఇద్దరు కలిసి ప్రజలకు విద్యుత్ సేవలు సకాలంలో అందిస్తూ అందుబాటులో ఉన్నారని జిల్లా ఇంజనీరింగ్ సూపర్నెంటల్ రమణ వారిద్దరికీ శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధవటం లైన్మెన్ సుబ్బారెడ్డి పరిధిలో ఉన్న లైన్లో, ట్రాన్స్ఫార్మర్లు పరిశీలించి, పరిశుభ్రంగా ఉన్నాయని కొనియాడారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సేవా నాయక్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. సుబ్రహ్మణ్యం. సిద్ధవటం ఏ ఈ జయచంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## 19న నల్ల గుండ్ల గ్రామంలో హజ్రత్ సయ్యద్ మునీర్ భాషా ఉరుసు మహోత్సవం.....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోని నల్లగుండ్ల గ్రామంలో వెలిసిన హజ్రత్ సయ్యద్ హజ్రత్ సయ్యద్ మునీర్ భాషా (మునిస్వామి )స్వామివారి ఉరుసు మహోత్సవం 19 గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు ప్రజా సమక్షంలో నిర్వహించబోతున్న ఉరుసును భక్తాదులతో కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించాలని నిర్వాహకులు తెలిపారు. అలాగే ముఖద్వారం ప్రారంభోత్సవం కుడా జరుగుతుందన్నారు. ఈనెల 18వ తేది గంధము,19వ తేదీన ఊరుసు, 20వ తేదిన జియారత్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి భక్తాదులు వచ్చి దర్శనం చేసుకుని హజ్రత్ సయ్యద్ షా మునీర్ బాషా స్వామి వారి ఆశీస్సులు తీసుకోవాలన్నారు. 18వ తేది నుండి 20వరకు ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం భక్తాదులు నుండి దర్గా సమక్షంలో నిర్వహించబడుతుందన్నారు. అదేవిధంగా కబడ్డీ పోటీలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన యాడికి సిఐ, టిడిపి నాయకులు





యాడికి జనవరి 09 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ ) మండల కేంద్రంలోని మెయిన్ బజార్లో ఉన్న శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో గురువారం ఉదయం ప్రారంభమయ్యే వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారని తెలియజేశారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లను ఏర్పాట్లను యాడికి సిఐ ఈరన్న మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు. సుమారు 15,000 మంది భక్తులు హాజరయ్యే కార్యక్రమంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని నాయకులు సీఐ కోరారు.భక్తులకు ఇబ్బంది కలగకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య మాజీ ఎంపీటీసీ దడియాల ఆదినారాయణ, రాజశేఖర్, నీలకంఠారెడ్డి, రహంతుల్లా తదితర టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు....

## విద్యానికేతన్ హై స్కూల్లో అంభరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- సింగరాయకొండ శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ లో చిన్నారుల ఆటపాటలతో, పల్లెటూరి వేషధారణలతో,పండుగ వాతావరణం ప్రతిబింబించేలా ఘనంగా సంక్రాంతి సంబరాలు. ఈ సందర్భంగా విద్యార్థులు మన సంప్రదాయాలు ఉట్టిపడేలా వినూత్న వేషధారణలతో ఆటపాటలాడి అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ సైక%శీ% వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ఈ పండగ వాతావరణం లో ఈ వేడుకలు జరగటం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మనసు పెట్టి చదివితే మంచి భవిత శ్రీ గాయత్రి ఇంటర్ విద్యార్థులకు విద్యావేత్తలు చూచనలు



కందుకూరు, (శుభోదయం న్యూస్): మనసు పెట్టి చదివితే మంచి భవిత... శ్రీ గాయత్రీ ఇంటర్విద్యార్థుల కు విద్యావేతలు సూచనలు -నెల్లూరు జిల్లా కందుకూరు గాయత్రీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో జరిగిన కెరియర్ గైడ్ లైన్స్ కార్యక్రమం లో భవిషత్ కోసం ఇంటర్ దశ నుంచి విద్యార్థులకు ప్రణాళిక ఉండాలి నైపుణ్యం మెరుగుపరచుకోవాలి. అలాంటి వారే కొలువులకు ఎంపిక అవుతున్నారు.తక్కువ వయసులో ఎక్కువ వేతనాలు అందుకుంటున్నారు. కె. ఎల్. ఢీమ్డ యూనివర్శిటి లో ఉపకారవేతనాలు అందిస్తున్నాము కె. ఎల్ డిమ్డ



యూనివర్శిటి నిర్వహించే ప్రవేశ పరీక్ష ఆధారంగా విద్యార్థులకు 100కోట్లు మేరకు మెరిట్ స్కాలర్ షిప్ రూపం లో రాయితిలు కల్పిస్తున్నాము యూనివర్శిటి అడ్మిషన్స్ డైరెక్టర్ డా!జె శ్రీనివాసరావు తెలిపినారు.అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మౌలిక వసతులు కల్పిస్తున్నామని ప్రపంచం లోనే అనేక ప్రముఖ విద్యా సంస్థల తో ఒప్పందం చేసుకొని అభివృద్ధి కి బాటలు ఎస్తున్నామని ఈరోజు గాయత్రీ చైర్మన్ వారి అబ్బాయి భారతద్వాజ మా యూనివర్శిటి బిడ్ అని కొనియాడారు. మా దగ్గర చెరమణి చెప్పాము కానీ డిస్ప్లేయిన్ చాలా ముఖ్యమని.



మా దగ్గర 70%వచ్చిన విద్యార్థి ఇప్పుడు రూ. 5800000 లక్షలు ప్యాకేజి తీసుకుంటుందని మీరూ మీ తల్లిదండ్రులు కష్టాన్ని గుర్తించి కి ఉపయోగపడాలని ప్రభుత్వం 10 లక్షలు లోన్ ఇస్తుంది బాగా చదివి పేరు పక్యతులు పొందాలని శ్రీనివాసరావు అన్నారు. శ్రీనివాసరావు గాయత్రీ చైర్మన్ రామకృష్ణ రావు మేనేజింగ్ డైరెక్టర్ భారద్వాజ ను సన్మానం కు చేసారు. ఈ కార్యక్రమం లో ప్రపోసర్ జె. వి షణ్ముఖకుమార్. ఆంధ్రప్రదేశ్ కర్ణాటక కే ఎల్ డిమ్డ్ యూనివర్సిటీ జోనల్ హెడ్ బి శివరామ కృష్ణ శ్రీ గాయత్రీ గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ సి హెచ్ రామకృష్ణరావు మేనజింగ్ డైరెక్టర్ సి హెచ్ భారద్వాజ. అకాడమీక్ డీన్ పాతురి వెంకటేశ్వర్లు. ప్రిన్సిపాల్ సి హెచ్ ఉషచంద్రిక. అకాడమిక్ డీన్ ఐవి వెంకటేశ్వర్లు. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ గీత శ్రీనివాస్. అకాడమిక్ డైరెక్టర్ ఒంగోలు రేవంత్ మరియు కే ఎల్ డీమ్డ యూనివర్సిటీ ప్రకాశం మరియు నెల్లూరు జిల్లా మేనేజర్లు పి. ఆంజనేయ వర ప్రసాద్రావు. ఆర్ శేఖర్ బాబు ఏ మస్తాన్ వలి మరియు షేక్ నాయబ్ మరియు కే ఎల్ డిమ్డ యూనివార్సిటీ సిబ్బంది తదితరులు పాల్గున్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



సంగెం (శుభోదయం న్యూస్) : మండలంలోని తీగరాజుపల్లి గ్రామంలో జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా %ఖ్రూా% ఆదేశాల మేరకు సాయంత్రం 6:45 గంటల నుంచి 8:45 గంటల వరకు సంగెం పోలీస్ స్టేషన్ పరిధిలోని తీగరాజుపల్లి గ్రామంలో, యువకులు గంజాయి డ్రగ్స్,గుట్కా మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని చెప్తు,చదువు, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు,డయల్100, సీసీటీవీ కెమెరాలు, ముసలి తల్లితండ్రులను మంచిగ చూసుకోవాలని,తదితర సామాజిక అంశాలపై పాటల ద్వార వివరిస్తూ, సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శన చేస్తు 1930 సైబర్ హెల్ప్ లైన్ నంబర్ గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంగెం నరేష్, సీతారాం, కానిస్టేబుల్స్ ఆఫీసర్స్, సురేష్, సంతోష్ , నవీన్ రెడ్డి, కళాబృందం ఇంచార్జి నాగమణి , సభ్యులు, విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పూల్ సింగ్, , శ్రీనివాస్, విక్రమ్ రాజు, చిరంజీవి, గ్రామ పెద్దలు, యువతి,యువకులు గ్రామ ప్రజలు 250 మంది పాల్గొన్నారు.

## జిట్టా బాలకృష్ణారెడ్డి కాంస్య విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ



వలిగొండ మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఈ నెల 12 న భువనగిరి పట్టణంలో జరిగే తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిట్టా బాలక్రిష్ణా రెడ్డి కాంస్య విగ్రహ ఆవిష్కరణకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ రావుఫ్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేయడంలో ఆయన పాత్ర అనన్య సామాన్యం ప్రజా సంక్షేమం కోసం నిత్యం పరితపించే నాయకుడని ఉమ్మడి జిల్లాలో టిఆర్ఎస్ పార్టీకి అన్ని తానై వ్యవహరించిన జిట్టా స్వరాష్ట్ర కాంక్షలు రగిల్చి ప్రజల్లోకి పార్టీని విస్తృతంగా తీసుకెళ్లారని ఫ్లోరైడ్ సమస్యతో కాళ్లు చేతులు వంకర్లు తిరిగి జీవితాన్ని దుర్భరంగా గడుపుతున్న వారిని చూడలేక ఆయన సొంత ఖర్చుతో గ్రామాలలో నెలకొల్పిన ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్లు నేటికీ మనుగడలో ఉన్నాయంటే అది ఆయన కృషేనన్నారు, కాలుష్య కంపెనీలపై కొట్లాడడం ఎయిమ్స్ లో పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని దీక్షలు చేపట్టారని అన్నారు మూసి లక్ష్యాలను కోసం 200 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు, పేదవారికి విద్యా వైద్యం ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం లాంటి అనేక మంచి కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు, పార్టీలకు అతీతంగా భువనగిరి నియోజకవర్గ ప్రజలు పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ చిలుగూరి సత్తిరెడ్డి కంకల కిష్టయ్య పబ్బు సురేందర్ ఎండి సమ్మద్ బొల్లు శ్రీను నానాచర్ల రమేష్ కూర రవీందర్ సాయిని యాదగిరి కొండూరు సత్తయ్య బతిని రవి శీలం స్వామిలు మైసొల్ల యాదగిరి కంకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం




వలిగొండ మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని స్కిడ్ స్వచ్ఛంద సంస్థ యాదాద్రి జిల్లా తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు హెచ్ఐవి ఎయిడ్స్ పైన మండలంలోని.ఎస్ ఎం ఎల్ ఎన్ ఎస్ కార్ యూనియన్ డ్రైవర్లకు హెచ్ఐవి స్కానింగ్ పరీక్షలు చేయడంతో పాటుగా హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో స్కీడ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది,ఓ ఆర్ డబ్ల్యు చామంతి,గౌగ్ర సంతోష,యూనియన్ అధ్యక్షులు కొక్కల సత్తయ్య,గుండు వెంకటేష్,గంగారం రమేష్,కూర వెంకటేష్,మైలారం నర్సింహ, ఎండిముబిన్, తోటరాములు,కనకబోయిన రఘుపతి, మైసోళ్ల వెంకటేశం,జెట్ట సత్యం,పబ్బు నాని,కొమ్మగాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండపిలో క్రీడలను ప్రారంభించిన మారి టైం బోర్డ్ చైర్మన్ సత్య!





టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- దివంగత నేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రమైన కొండపిలో దామచర్ల యూత్ ఎన్ ఆర్ కె యూత్ సారధ్యంలో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో గురువారం నిర్వహిస్తున్న ఈ క్రీడా కార్యక్రమానికి రాష్ట్ర మారి టైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ ( సత్య) ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. ఈ క్రమంలో క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులను ఆయన ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్రీడాకారులు టిడిపి శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ఫీల్డ్ అసిస్టెంట్ నియామకాలు రోస్టర్ విధానాన్ని అమలు చేయండి బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో వై.పోతులయ్య (శుభోదయం న్యూస్ )శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలో వివిధ పంచాయతీలలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ నియామకాలు రోస్టర్ ని పాటించాలని బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ చైతన్య వేదిక బృందంతో కలిసి గోరంట్ల మండలం ఎంపీడీవో ని గురువారం కలిసి చర్చించారు. గోరంట్ల మండలంలోని నాసింపల్లి పంచాయతీ పాలసముద్రం పంచాయతీలో రోస్టర్ పాటించలేదని తమ దృష్టికి వచ్చిందని శివరామకృష్ణ ఎండిఓ తో వివరాలు అడిగి తప్పకుండా ఫీల్డ్ అసిస్టెంట్ నియామకాలు లో తప్పకుండా రోస్టర్ విధానాన్ని అమలు చేయాలని లేనిపక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఎంపీడీవో కి తెలియజేయడం జరిగినది. అందుకు స్పందించిన ఎంపీడీవో ఫీల్డ్ అసిస్టెంట్ నియామకాల్లో రోస్టర్ విధానాన్ని అమలు చేస్తున్నామని తెలియజేస్తూ నార్సింపల్లి పాలసముద్రంలో రోస్టర్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి రవికుమార్, సురేష్ కుమార్, గోరంట్ల జనసేన నాయకులు , పెనుగొండ బాబు, పాల పాలసముద్రంకు చెందిన ఉదయకుమార్, శంకర్, మల్లికార్జున, లక్ష్మణ్, శీను తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధిలో నాకు సహకరిస్తున్న నాతోటి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు,దాతలకు ధన్యవాదాలు: హెచ్ఎం రామారావు



మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జ్, వేల్పుల చిన్న గురవయ్య, (శుభోదయం న్యూస్) -మా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మాచర్ల పట్టణంలోని పిడబ్ల్యూడి కాలనీలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామారావు అన్నారు. గురువారం పూర్వ విద్యార్థులు మరియు పాఠశాల మహిళా ఉపాధ్యాయినీలు కలిసి పాఠశాలకు 10 సీసీ కెమెరాలు అందజేశారు. ఈ సందర్భంగా వారికి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో మేము చదువుకున్నామని, ఏదో ఒక విధంగా పాఠశాల రుణం తీర్చుకోవాలనే




ఉద్దేశంతో సీసీ కెమెరాలు పాఠశాలకు అవసరం ఉందని తెలిసి అందుకు సహకరించినట్లు తెలిపారు. అదేవిధంగా ఆ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయినీలు కూడా వారివంతు సహకారంగా ఏడు కెమెరాలు ఇవ్వనున్నట్లు హెచ్ఎం రామారావు తెలిపారు. పాఠశాలను అభివృద్ధి చేసే దిశలో భాగంగా బిగ్ హెల్ప్ ఫౌండేషన్ వారి సహకారంతో ఐదు లక్షల రూపాయలతో ఆఫీస్ ముందు షెల్టర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పాఠశాలకు కెమెరాలు అందజేసేందుకు ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థి సంపత్ కుమార్, పల్చూరి నరసింహారావు, ప్రసన్నకుమారి, ఎం సునీత, డి లక్ష్మి సౌజన్య, జి లింగమ్మ, సిహెచ్ లత, సిహెచ్ రోజ్ మేరీ, వి వీరమ్మ లను హెచ్ఎం అభినందించారు. వారితో పాటుగా స్కూల్లో వాచ్మెన్ గా పని చేస్తున్నటువంటి మరియదాసు కు, స్వీపర్ మరియమ్మకు సన్మానం చేసి ఆయన గొప్పతనాన్ని చాటుకున్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది దాతలకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పిబ్రవరి 26 న దుర్గిలో బైబిల్ క్విజ్

మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్, వేల్పుల చిన్న గురవయ్య ( శుభోదయం న్యూస్)-పిబ్రవరి 26 వ తేదీన మండల కేంద్రమైన దుర్గి లోని పరిశుద్ధాత్మ గాస్పల్ చర్చి ఆవరణలో ఏర్పాటు చేస్తున్నట్లు కన్వీనర్ శంకర్, పాగళ్ళ పూర్ణ తెలిపారు. బైబిల్ పరిశుద్ధ గ్రంథం నుండి మత్తయి సువార్త పై బైబిల్ క్విజ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. టీంకి ముగ్గురు చొప్పున రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కేవలం దుర్గి మండలానికి చెందిన వారు మాత్రమే పాల్గొనాలని,యువత ఆధ్యాత్మిక భావాలు పెంచుకోవాలని చినబాబు,జాన్, బాబురావు, లాజరు, తెలిపారు. ప్రిపరేషన్ కోసం ముందుగానే ఈ ప్రకటన చేస్తున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 6362218163 9030343195 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

## విద్యార్థి దశ నుండే పోటీతత్త్వం అలవాటు కావాలి: డా.పల్లెపాడు దామోదర్



సంగెం:(శుభోదయం న్యూస్ ): మండలంలోని కాపులకానపర్తి జడ్ పి హెచ్ ఎస్, సంగెం విశ్వభారతి హై స్కూల్ లో సర్వో దయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలల పరిరక్షణ కమిటీ సమావేశం లో ముఖ్య అతిధిగా పాల్గొని దామోదర్ ప్రసంగించారు. ప్రస్తుతం అన్ని రంగాలలో పిల్లలు అత్యున్నత ప్రతిభను కనబరుస్తున్నారని,చిన్నప్పటి నుండే వికాసం,విజ్ఞానం పెరిగే విధం గా అలవాట్లు, ఆలోచనలు ఉండాలని అన్నారు.సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో వచ్చే



3సంవత్సరాలలో ప్రభుత్వ,ప్రయివేట్ పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహించే విధం గా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. విద్య మానవ అభివృద్ధి కి చాలా ముఖ్యం అని,గ్రామీణ ప్రాంతాలలో డ్రాప్ ఔట్స్ లేకుండా చూడాలని అన్నారు. సుమారు 2000మంది విద్యార్థిని,విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడానికి ఉపన్యాసం,వ్యాసరచన,డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసి,ప్రోత్సహిస్తామని తెలియజేసారు. విద్యార్థులకు సమాజంలో జరిగే అంశాల పట్ల అవగాహన కల్పించి వారిని చైతన్య పరుస్తున్నామని అన్నారు. ముఖ్యంగా బాలల హక్కులు,రక్షణ చట్టాలు,సహకార వ్యవస్థలు,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మొదలగు విషయాలను తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వోదయ నిర్వహించిన పోటీలో గెలుపొందిన 18 మంది విద్యార్థులకు బ్యాగ్స్,పుస్తకాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ కళావతి,కాపులకానిపర్తి ప్రధానోపాధ్యాయురాలు శోభరణి, విశ్వభారతి కరెస్పాండంట్ చందర్,ప్రిన్సిపాల్ మధు ఉపాధ్యాయులు సీతదేవి ,విద్యార్థిని,విద్యార్థులు ప్రణయ, చరణ్, మహేంద్ర ,వెన్నెల శివసాయి, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, (శుభోదయం న్యూస్ ) జనవరి 09 : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మి వెంకటేశ్వరా స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం



ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి మరియు డైరెక్టర్ గా శ్రీనివాస్ చారీ, బుచ్చి రెడ్డి, రవీందర్, రాజు, వేణు గౌడ్ నియమితులైన సందర్భంగా శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మ రెడ్డి, క్రిష్ణ గౌడ్, రషీద్, మరియు మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని కోదండ రామాలయంలో అయ్యప్ప స్వామి, శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖనిటౌన్ రిపోర్టర్- సురేష్ (శుభోదయం న్యూస్): రామగుండంనియోజకవర్గంలో ని గోదావరిఖని కోదండ రామాలయం లో అదేవిధంగా అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయా ఆలయంలోఉన్నటువంటి



భక్తులనుఆప్యాయంగాపలకరించుకుంటు,వారి గురించితెలిసుకుంటు, ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు అదేవిధంగా సంక్రాంతిశు



భాకాంక్షలు కూడా తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి రామగుండం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, అన్ని ప్రాంతాల్లో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి తగినంత పెట్టుబడులు ప్రభుత్వ పెద్దల సహకారాన్ని అందిపుచ్చుకుని రామగుండం నియోజకవర్గంను అభివృద్ధి చేసేలా ఆ భగవంతుని ఆశీర్వాదాలు ఉండాలని ప్రత్యేక పూజలునిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సీనియర్ నాయకుకు, అయ్యప్ప స్వామి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ చేతులమీదుగా పద్మశాలి, గంగపుత్ర, బతుకమ్మ,నినాదం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతిపటేల్, (శుభోదయం న్యూస్) తేదీ:-09-01-2025 గురువారం రోజున గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగుండం శాసనసభ్యులు గౌరవ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ గారి చేతులమీదుగా పద్మశాలి, గంగపుత్ర సంఘాల , నూతన క్యాలెండర్లతోపాటు బతుకమ్మ న్యూస్ ఛానల్, వార్త నినాదం నూతన క్యాలెండర్లను ఆవిష్కరించి నియోజకవర్గ ప్రజలందరికీ మరొకమారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలకు అవసరమైన దిక్సూచే



క్యాలెండర్ అని వారి జీవితంలో భవిష్యత్ ప్రణాళికలకు ప్రతి రూపమే క్యాలెండర్ అని మార్గదర్శకమైన ఆలోచనతో క్యాలెండర్ ప్రచురించి వారికి అందజేయడం నా చేతుల మీదుగా ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందని తమ భాగస్వామ్యంలో క్యాలెండర్ ప్రచురించిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని బతుకమ్మ, నినాదం సంబంధిత పాత్రికేయులను ఉద్దేశించి వీరు చేర వేస్తున్న సమాచారం బాధ్యతగా ప్రజలకు చేరుతుందని రాబోయే రోజుల్లో మరింత బాధ్యతగా వారి ప్రచురణలు జనంలోకి వెళ్లాలని నిజమైన వాస్తవాలకు ప్రతినిధులుగా మారాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ నాయకులతో పాటు పద్మశాలి సంఘం నాయకులు, గంగపుత్ర సంఘం నాయకులు, బతుకమ్మ నినాదం న్యూస్ ఛానల్ మరియు పాత్రికేయులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సమితి (డెమోక్రటిక్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తోడేటి శంకర్ గౌడ్



గోదావరిఖనిటౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన...ఉద్యమ నేత తోడేటి శంకర్ గౌడ్ తెలంగాణా రక్షణ సమితి డెమోక్రసీ...టిఆర్ఎస్ (డి) పార్టీలో చేరారు. ఈ మేరకు శంకర్ గౌడ్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా, పార్టీ ఉమ్మడి కరీంనగర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్ చార్జ్ గా నియమిస్తూ. టిఆర్ఎస్ (డి) వ్యవస్థాపక అధ్యక్షుడు నరాల సత్యనారాయణ ప్రకటన చేశారు.

## రామునిగుండాలలోని స్వయంభుగా వెలిసిన ఆంజనేయస్వామి విగ్రహ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) రామగుండం రాముని గుండాలలోని స్వయంబుగా వెలిసిన ఆంజనేయస్వామి ని దర్శించుకుని అక్కడ జరిగే పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించిన పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ గారు.

## శ్రీ లిటిల్ జూనియర్స్ ప్లే స్కూల్ లో ముగ్గుల పోటీలు

### వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) ముగ్గుల పోటీలు మేదశక్తి దోహదపడతాయని, ముగ్గులు వేయడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్,సురభి శ్రీధర్ అన్నారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని, శ్రీ లిటిల్ జూనియర్స్ ప్లే స్కూల్ ఆధ్వర్యంలో, గురువారం ప్లే స్కూల్ విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథులుగా, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్.సురభి శ్రీధర్, అంజనిపుత్ర ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ గుర్రాల సురేష్, పాఠశాల కరస్పాండెంట్ రేణిగుంట తిరుపతి, హాజరై మాట్లాడారు. రంగోలి' అనేది సంస్కృత పదం 'రంగవల్లి' నుంచి వచ్చింది. 'రంగ్?' అంటే 'రంగు', 'అవల్లి' అంటే 'వరుసలు, గీతలు' అని అర్థం. ఇంటి ముందు ముగ్గు పెడితే మంచి జరుగుతుందని, ఇంట్లోకి అతిథులకు ఆహ్వానించడానికి గుర్తు అని చెప్తుంటారు. ముఖ్యంగా సిరిసంపదలనిచ్చే లక్ష్మీ దేవిని ఇంట్లోకి ఆహ్వానించినట్లు భావిస్తారు అని తెలిపారు. ముగ్గులు వేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ముగ్గులు మహిళలోని మేధాశక్తికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిర్మల దేవి, ప్లే స్కూల్ అధ్యాపకులు సుస్మిత, స్వప్న ,వాణిశ్రీ, సుమలత, మాధవి, అనుష తో పాటు శిరీష, రంజిత్ కుమార్ యాదవ్, వెంకటేష్, కిషోర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ప్రశాంత్ నగర్ లోని జ్యోతి బా పులే బీసీ వెల్ఫేర్ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) గోదావరిఖనిలోని జ్యోతిబాపూలే బీసీ గురువారం రోజున పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తనిఖీ చేశారు. తరగతీ గదులు,వాష్ రూమ్స్, భోజన శాల పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వాష్ రూమ్స్ నీటిగా లేకపోవడం తో స్కూల్ సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంపి గడ్డం వంశీ కృష్ణ చదువుతో పాటు భోజనం



మెనూ ప్రకారం అందిస్తున్నార లేదా అని అడిగితెలుసుకున్నారు. పిల్లలు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి..తల్లి తండ్రుల పేరు నిలబెట్టాలనీ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. నేటి పిల్లలే రేపటి మన దేశ భవిష్యత్ ఎడ్యుకేషన్ బాగుంటే దేశం బాగుంటుంది..అభివృద్ధి చెందుతుంది. ఈ మధ్య ఫుడ్ పాయిజన్ కేసులుపెరిగాయి..అందుకే హాస్టల్స్ విజిట్ చేయడం జరుగుతుంది పిల్లలు జీవితం బాగుండాలని పిల్లల తల్లితండ్రులు ప్రభుత్వం పై ఎంతో నమ్మకం ఉండి హాస్టల్స్ లో జాయిన్ చేస్తారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి. ఫుడ్ పాయిజన్ కేసులుపునరావృతం కాకుండా చూడాలి స్కూల్లో కొన్ని సమస్యలు ఎంపి దృష్టికి తీసుకువచ్చిన స్కూల్ యాజమాన్యంఎంపి ల్యాడ్స్ నుంచి నాసహాయసహకారాలు అందించి సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు.

## పురమాల సురేష్ కు జన్మదిన శుభాకాంక్షలు



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) పెద్దపల్లి జిల్లా గోదావరిఖని హెూల్ సేల్ వెజిటేబుల్ ఎ ఎస్ వెజిటేబుల్ మార్కెట్ ఏరియా కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ పురమాల సురేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు. ఏ ఎస్ వెజిటేబుల్ హెూల్ సెల్ సంస్థ అధిపతి ఆడెపు శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు. మన సురేష్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, మంచి ఆరోగ్యంతో రోజురోజుకు పదోన్నతి పొందుతూ మంచి స్థాయికి వెళ్లాలని యాజమాన్యం కోరుతుంది.

## టీచర్ గా మారిన జిల్లా కలెక్టర్



పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్):విద్యార్థులు ఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. పాపన్నపేట మండలం చీకోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహాన్ని గురువారం కలెక్టర్ సందర్శించారు. ముందుగా విద్యార్థుల భోజన శాలను,స్టోర్ గదిని పరిశీలించారు. మెనూ అమలు తీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలో కలెక్టర్ టీచర్ గా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రశ్నలతో విద్యార్థుల ప్రతిభ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,అందులో భాగంగా మెనూ సమర్థవంతంగా అమలు చేసున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో చీకోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ లక్ష్మి తదితరులు ఉన్నారు.

## ఇరుముడి కట్టి మకర సంక్రాంతి జ్యోతి దర్శనానికి బయలుదేరిన అయ్యప్పా స్వాములు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- లింగంపేట్ మండల కేంద్రంలోని ఉత్తర శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధానానికి చెందిన పలువురు అయ్యప్ప స్వాములు గురువారం శబరిమల అయ్యప్ప స్వామి మకర జ్యోతి దర్శనానికి బయలు దేరారు. 41 రోజుల పాటు కఠిన దీక్షల అనంతరం స్థానిక అయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగణంలో గురు స్వామి చంద్రమౌళి, సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 8 మంది స్వాములకు ఇరుముడి కట్టారు. అయ్యప్పా స్వామికి అత్యంత పవిత్రంగా భావించే ముద్ర టెంకాయలలో నెయ్యి నింపుకొని శబరిమలైలో అయ్యప్ప స్వామికి జరిగే నేయ్యాభిషేకంలో భాగస్వాములైనట్లుగా భావించి, స్వాముల కుటుంబ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప దీక్ష మాల స్వాములు ఇరుముడిని నెత్తిన పెట్టుకుని శరణు ఘోషలు చెప్పుకుంటూ పాదయాత్రగా జంబి హనుమాన్ ఆలయం వరకు వెళ్లి యాత్రలో ఇలాంటి ఆటంకాలు కలగకుండా శబరిమలై జ్యోతి దర్శనం జరిగేలా చూడాలని స్వామిని వేడుకుని యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు అరుణ్ , నవీన్ , గౌతమ్ కుమార్, సంతోష్ గౌడ్,రజినీకాంత్,గంట స్వామి నవీన్ గౌడ్, కన్నె స్వామి సందీప్, స్వాములు భక్తులు రావిగౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లి గ్రామవాసి బండి నర్సింలు కనబడుటలేదు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి(శుభోదయం న్యూస్ ):- లింగంపల్లి గ్రామానికి చెందిన బండి నర్సింలు వయస్సు :38 సం౹౹ రాలు అతను బుధవారం నాడు ఉదయం అందజా 11 గంటలకి పశువులని మెపటానికి సమీపంలోని మల్లారం అడవిలోకి వెళ్ళినాడు. అదే రోజు సాయంత్రం పశువులు ఇంటికి తిరిగి రాగ నర్సింలూ రాత్రి అయినా ఇంటికి తిరిగి రాక పోయేసరికి చుట్టుపక్కల, అటవీ ప్రాంతంలో బంధువుల వద్ద వెతికిన ఆచూకీ దొరకక పోవటంతో, నర్సింలు భార్య సావిత్రి దరఖాస్తు ఇవ్వగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది అని ఎస్ ఐ సుధాకర్ తెలిపారు.

## నిబంధనలు విరుద్ధంగా చైనా మాంజ విక్రయించిన వినియోగించిన వారిపై చర్యలు ఎస్ఐ మహేష్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లో గురువారం పతంగుల దుకాణాలను తనిఖీ చేసి ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ చైనా మాంజ నిషేధం కావున, చైనా మాంజా పతంగులకు వాడి పడేయడం వలన ప్రజలకు మరియు జంతువులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంటుంది. రాబోయే సంక్రాంతి సందర్భంగా చిన్నపిల్లలు,పెద్దలు సరదా కొరకు ఎగరవేసే పతంగులకు నైలాన్,సింథటిక్ తో తయారు చేసినా చైనా మంజా వాడి పడేయడం వలన ప్రజలకు, పక్షులకు ప్రమాదాలు వాటిల్లే అవకాశాలు ఉన్నాయని,ఎస్ఐ మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండలములో చైనా మాంజా విక్రయాలు, వినియోగాల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందనీ,ఎవ్వరయిన నిలువ ఉంచిన, తయారుచేసిన, అమ్మిన, అమ్మడానికి ఎవ్వరయిన ప్రోత్సహించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు. చైనా మాంజను పతంగులకు వాడి బయట పడేసినట్లయితే అవి చెట్లకు, ఎలక్రిక్ తీగలకు తగిలి వేలాడి ప్రజలకు మరియు జంతువులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, ఈ మాంజా తగిలి కొన్ని ప్రాంతాలలో ప్రమాద సంఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. కావున విక్రయదారులు ఎవ్వరయిన చైనా మంజా నిలువచేసిన, అమ్మిన, వాడిన డయల్ 100 కి గాని పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించగలరని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు.

## గొల్లపెల్లి మండలం రంగధాముని పల్లే చెరువును ఇరిగేషన్ అధికారులుతో కలిసి పరిశీలించిన......

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జనవరి-9: ధర్మపురి నియోజకవర్గంలో తలపున గోదావరి నది ఉండి. ధర్మారం మండలంలో మేడారం రిజర్వాయర్ ఉండి కూడా గత ప్రభుత్వంలో ఉన్న పాలకులు ఇక్కడి ప్రాంత రైతాంగానికి సాగు నీటినీ అందించలేకపోయారని. రంగాధముని పల్లే చెరువు పై ఆధారపడి వెల్గటూర్. గొల్లపల్లి. పెగడపెల్లి. మండలంలోని సుమారు 20 గ్రామాలకు చెందిన 700 ఎకరాలకు పైగా అయకట్టును రైతులు సాగు చేసుకోవడం జరుగుతుంది. ధర్మపురి నియోజకవర్గానికి మేడారం రిజర్వాయర్ మరియు రంగధాముని చెరువు అనేవి గుండెకాయ వంటిదని. కానీ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో కొప్పుల ఈశ్వర్ విప్ గా,మంత్రిగా వ్యవహరించి ఇక్కడి ప్రాంత నీటిని సిరిసిల్ల సిద్దిపేటకు తీసుకెళ్ళే విధంగా ఆలోచనలు చేశారు తప్ప. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి రంగాధాముని పల్లె వద్ద ఒక రిజర్వాయర్ ఏర్పాటు చేసి రైతులకు సాగు నీరు అందించాలన్న ఆలోచన ఎన్నడూ చెయ్యలేదని. కాళేశ్వరం లింక్ 2 పేరుతో పెద రైతుల భూములను లాక్కొన్నారు తప్ప రైతులకు నీరు ఇవ్వలేదని. ఏ ప్రాజెక్టు కు వ్యయం ఎక్కువ అవుతుందో. కమిషన్లు ఎక్కడ వస్తాయో అక్కడే గత పాలకులు శ్రద్ధ పెట్టారని అన్నారు. ఏది ఏమైనా ఇక్కడి ప్రాంత రైతాంగానికి సాగు నీరు అందించే విషయంలో అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ లో ప్రైమరీ విద్యార్థుల ముందస్తు సంక్రాంతి సంబరాలు




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జనవరి-9: పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో. ఈ రోజు ప్రైమరీ విద్యార్థులు సంక్రాంతి పండగను పురస్కరించుకుని ముందస్తు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ - రజనీ దేవి దంపతులు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ. అంతరించిపోతున్న మన తెలుగు పండగలు. వాటికి సంబంధించిన సంప్రదాయాలు నేటి తరం పిల్లలకు కూడా తెలియపరచి మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. అందుకనే మా పాఠశాలలో సందర్భానుసారం ప్రతీ పండగ ను నిర్వహిస్తూ. వాటి యొక్క విశిష్టతను. వాటిని నిర్వహించుకునే విధానాన్ని విద్యార్థులకు వివరిస్తూ. వారిలో మన సంప్రదాయాల పట్ల అవగాహన ఏర్పరచే క్రమంలో ఈ రోజు ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించినట్లు తెలిపి. భోగి పండగ. సంక్రాంతి. కనుమ పండగల విశిష్టతను చక్కగా వివరించి. అందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు మరియు హరిదాసు గోదాదేవి. గంగిరెద్దుల వేషధారణ అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన భోగి మంటల చుట్టూ విద్యార్థినీ విద్యార్థులు. ఉపాధ్యాయినీల బృందం పాటలకు అనుగుణంగా నృత్యం చేయడం అందరినీ ఆకర్షించింది. కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ కూడా పిల్లలలో కలిసి నృత్యం చేసి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్. ఉపాధ్యాయ బృందం. విద్యార్థినీ విద్యార్థులు. పోషకులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న జాగృతి అధ్యక్షురాలు.ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జనవరి-9: కరీంనగర్ పట్టణం లోని ఆర్య ఫార్మ్ లో తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు పసుల చరణ్ కుమారుడు.మొదటి సంవత్సరం పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరియు పెద్దపల్లి నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకురాలు దాసరి ఉష ఈ కార్యక్రమంలో చిన్నకల్వల ఎంపిటిసి గుర్రం సంపత్. తెలంగాణ జాగృతి నాయకుడు. బొల్లాం భూమేష్, చిట్టవేణి వినీత్. ఆముదాల అరుణ. బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రక్షణ సమితి క్యాలెండరు ఆవిష్కరణ



మెదక్,పాపన్నపేట,(శుభోదయం న్యూస్ ):తెలంగాణ రైతు రక్షణ సమితి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ని మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో అడిషనల్ కలెక్టర్ నగేష్ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు.రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు,జిల్లా అధ్యక్షులు పత్రాల యాదగౌడ్,జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమూల మైసయ్య యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు మసునూరి శ్రీశైలం యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు అంతం గారి వెంకటేశం,వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రం బాబాగౌడ్,ప్రధాన కార్యదర్శి షేక్ మదర్,కార్యదర్శి సిద్ధిరాములు గౌడ్ చౌడం నరేందర్ బోయిని రమేష్ యాదవ్ కార్యదర్శి,సభ్యులందరరీ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.

## సిబిఐటి మరియు మెగాసిస్త్ టెక్నాలజీల మధ్య అవగాహన ఒప్పందం



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): సిబిఐటి మరియు మెగాసిస్త్ టెక్నాలజీల మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. ఎంఒయుపై మెగాసిస్త్ ప్రతినిధి శ్రీమతి టి సింధుజ మరియు సిబిఐటి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు సంతకం చేశారు. ఈ సందర్భంగా టి సింధుజ మాట్లాడుతూ సీబీఐటీ ఈసీఈ మరియు ఐటీ విద్యార్థులు ఇంటర్న్‌షిప్ పొందేందుకు కృషిచేస్తామన్నారు. కమ్యూనికేషన్ మరియు ఎలక్ట్రానిక్స్ డొమైన్‌లో ప్రాజెక్ట్‌లను కొనసాగించడానికి, ఇంటర్న్‌షిప్‌లు మరియు ఇంటర్వ్యూ ప్రక్రియ ద్వారా విద్యార్థులకు నియామకాలు. డిపార్ట్‌మెంట్‌లోని విద్యార్థులు మరియు అధ్యాపకులకు వారి సామగ్రిని ప్రదర్శించడానికి మరియు ఉపయోగించడానికి కళాశాల ప్రాంగణంలో స్థలం అందించబడుతుందిని తెలిపారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు మాట్లాడుతూ యుజి మరియు పిజి విద్యార్థులకు పారిశ్రామిక నైపుణ్యంలో భాగంగా కోర్సు కంటెంట్ మరియు అతిథి ఉపన్యాసాల నిర్వహించబడుతాయిని చెప్పారు. ఈ సందర్భంగా ఈసీఈ విభాగాధిపతి , ఈసీఈ విభాగ ప్రొఫెసర్ నరహరి శాస్త్రి, ప్రొఫెసర్ గణేశ్వర్ రావు , డాక్టర్ రమణ రెడ్డి, శ్రీ గంగాధర్ , కళాశాల పి ఆర్ ఓ డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## రాఘవేంద్ర యాస్విన్ పుట్టినరోజు పలు సేవా కార్యక్రమాలు



ఒంగోలు, శుభోదయం న్యూస్ : పోకల వెంకట రాఘవేంద్ర యశ్విన్ పుట్టినరోజు సందర్భంగా తాతయ్య న్యాయవాది పోకల వెంకట రామారావు ఆధ్వర్యంలో ఒంగోలు హౌసింగ్ బోర్డ్ లోని బొమ్మరిల్లు అనాథ పిల్లల ఆశ్రమంలో భోజనం వసతి ఏర్పాటు తో పాటు పిల్లలకు నోట్ బుక్స్ పండ్లు కాయలు పంపిణీ చేశారు. వెంకట రాఘవేంద్ర యశ్విన్ పుట్టినరోజు చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మానవతా సేవా సంస్థ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ.. పుట్టిన రోజున ఆడంబరాలకు పోకుండా ఇలా సమాజ సేవ చేయడం ఆదర్శనీయం అన్నారు పేద విద్యార్థులకు స్వీట్లు పండ్లు కాయలు తోపాటు పట్టెడన్నం పెట్టి వారి కళ్ళల్లో ఆనందం చూడటం ఎనలేని సంతోషాన్ని కలిగించిందని అన్నారు. సినీ నటులు బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షులు దన్నారపు మస్తాన్రావు మాట్లాడుతూ పోకల వెంకట రామారావు గారు వారి కుటుంబంలో పుట్టినరోజులు పెళ్లి రోజులు ముఖ్యమైన రోజుల్లో అర్భాటాలకు పోకుండా పేదలకు ఆర్థికంగా అండగా ఉండి సేవా కార్యక్రమాలు చేయడం పదిమందికి ఆదర్శనీయమని కొనియాడారు .ఈ సందర్భంగా సేవ్ యానిమల్ ఫౌండేషన్ సంస్థకు ఆర్థిక సాయం చేశారు. ఈ సేవ కార్యక్రమంలో చెన్నారెడ్డి రామయ్య చౌదరి బొమ్మరిల్లు నిర్వాహకులు ఖాసీం రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలకు అర్జీలు స్వీకరణ ...



మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జ్, వేల్పుల చిన్న గురవయ్య,(శుభోదయం న్యూస్ ):: ఈ నెల 10వ తేదీన ఇంటి స్థలం,ఇల్లు లేని నిరుపేదల నుండి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలం మంజూరుకు సిపిఐ ఏరియా కార్యదర్శి మేకపోతున్న శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యాన అర్జీలను స్వీకరిస్తున్నట్లు, పట్టణ కార్యదర్శి మిద్దెపోగు బాబురావు గురువారం తెలిపారు. బాబురావు మాట్లాడుతూ అర్జీ దారులు ముందుగా రైల్వే స్టేషన్ రోడ్డులోని సిపిఐ కార్యాలయానికి హాజరుకావాలని, అర్జీలతో తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి దాఖలు చేసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో.ఫాతిమా షేక్ గారి 194 వ జయంతి వేడుకలు.




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జనవరి-9ఆధునిక భారత తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు.ఫాతిమా షేక్ జన్మదినం.ఐనటువంటి జనవరి 9 వ.రోజును భారత దేశంలో అన్ని ప్రాంతాల లో ఘనంగా వేడుకలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. 175 ఏండ్ల క్రితం మహాత్మా జ్యోతి రావు పూలే. ఆయన సతీమణి సావిత్రి బాయి పూలే లతో కలసి. విద్యకు దూరంగా ఉంచబడిన బడుగు. బలహీన వర్గాలలో. ప్రధానంగా బాలికల చదువు కోసం ఫాతిమా షేక్ అవిశ్రాంతంగా కృషి చేశారని.ఆ క్రమంలో ఎదురైన అన్ని కష్టనష్టాలను ఎదుర్కొంటూ. ఇల్లు ఇల్లు తిరిగి బాలికలను పాఠశాలలకు రప్పించడానికి శ్రమించారు. ఫాతిమా షేక్ ఆయన సోదరులు ఉస్మాన్ కలసి మహాత్మా పూలే దంపతులకు ఆశ్రయం కల్పించారని.తమ ఇంటిని పాఠశాలగా మార్చి పూలే దంపతుల ప్రాథమిక ప్రయత్నాలకు అండదండలు అందించారని అన్నారు.ఫాతిమా షేక్ జీవితం గురించి భారతదేశం మొత్తం మీద మన తెలుగు రచయిత ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహమ్మద్ తొలి పుస్తకం రాశారు. ఈ పుస్తకాన్ని తెలుగు. ఆంగ్లం. ఉర్దూ. కన్నడ భాషల్లో ప్రచురించారని తెలియజేసారు. ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జెడ్ పి. హెచ్ ఎస్ గర్ల్స్. హై స్కూల్ పెద్దపల్లిలో భారత దేశ తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 194 వ జయంతి సందర్భంగా పాఠశాల లోని మహిళా ఉపాధ్యాయుల కు శాలువా.మెడల్.మహానీయుల జీవిత చరిత్ర గల విలువైన పుస్తకాలతో ఘనంగా సన్మానించి. సత్కరించటం జరిగింది.వారి చిత్ర పటానికి పూల మాల వేసి. పూలతో ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది.వీర ఆశయాలను అందరం కలిసి ముందుకు తీసుకుని వెళ్ళాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సొసైటీ జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి. వ్యవస్థాప అధ్యక్షులు లింగమల్ల శంకరయ్య. ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి. రాజయ్య. బాపన్న. పాఠశాల హెచ్ఎం. అరుణ. ఉపాధ్యాయులు ఇందిరా. శ్రీలక్ష్మి, ఏసురత్నం. విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యానికేతన్ హై స్కూల్లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- సింగరాయకొండ శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ లో చిన్నారుల ఆటపాటలతో, పల్లెటూరి వేషధారణలతో,పండుగ వాతావరణం ప్రతిబింబించేలా ఘనంగా సంక్రాంతి సంబరాలు. ఈ సందర్భంగా విద్యార్థులు మన సంప్రదాయాలు ఉట్టిపడేలా వినూత్న వేషధారణలతో ఆటపాటలాడి అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ సైకం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ఈ పండగ వాతావరణం లో ఈ వేడుకలు జరగటం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన యాడికి సిఐ, టిడిపి నాయకులు



యాడికి జనవరి 09 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ ) మండల కేంద్రంలోని మెయిన్ బజార్లో ఉన్న శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో గురువారం ఉదయం ప్రారంభమయ్యే వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారని తెలియజేశారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లను ఏర్పాట్లను యాడికి సిఐ ఈరన్న మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు. సుమారు 15,000 మంది భక్తులు హాజరయ్యే కార్యక్రమంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని నాయకులు సీఐ కోరారు.భక్తులకు ఇబ్బంది కలగకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య మాజీ ఎంపీటీసీ దడియాల ఆదినారాయణ, రాజశేఖర్, నీలకంఠారెడ్డి, రహంతుల్లా తదితర టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు....

## ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో. ఫాతిమా షేక్ గారి 194 వ జయంతి వేడుకలు.



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జనవరి-9ఆధునిక భారత తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు.ఫాతిమా షేక్ జన్మదినం.ఐనటువంటి జనవరి 9 వ.రోజును భారత దేశంలో అన్ని ప్రాంతాల లో ఘనంగా వేడుకలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. 175 ఏండ్ల క్రితం మహాత్మా జ్యోతి రావు పూలే. ఆయన సతీమణి సావిత్రి బాయి పూలే లతో కలసి. విద్యకు దూరంగా ఉంచబడిన బడుగు. బలహీన వర్గాలలో. ప్రధానంగా బాలికల చదువు కోసం ఫాతిమా షేక్ అవిశ్రాంతంగా కృషి చేశారని.ఆ క్రమంలో ఎదురైన అన్ని కష్టనష్టాలను ఎదుర్కొంటూ. ఇల్లు ఇల్లు తిరిగి బాలికలను పాఠశాలలకు రప్పించడానికి శ్రమించారు. ఫాతిమా షేక్ ఆయన సోదరులు ఉస్మాన్ కలసి మహాత్మా పూలే దంపతులకు ఆశ్రయం కల్పించారని.తమ ఇంటిని పాఠశాలగా మార్చి పూలే దంపతుల ప్రాథమిక ప్రయత్నాలకు అండదండలు అందించారని అన్నారు.ఫాతిమా షేక్ జీవితం గురించి భారతదేశం మొత్తం మీద మన తెలుగు రచయిత ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహమ్మద్ తొలి పుస్తకం రాశారు. ఈ పుస్తకాన్ని తెలుగు. ఆంగ్లం. ఉర్దూ. కన్నడ భాషల్లో ప్రచురించారని తెలియజేసారు. ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జెడ్ పి. హెచ్ ఎస్ గర్ల్స్. హై స్కూల్ పెద్దపల్లిలో భారత దేశ తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 194 వ జయంతి సందర్భంగా పాఠశాల లోని మహిళా ఉపాధ్యాయుల కు శాలువా.మెడల్.మహానీయుల జీవిత చరిత్ర గల విలువైన పుస్తకాలతో ఘనంగా సన్మానించి. సత్కరించటం జరిగింది.వారి చిత్ర పటానికి పూల మాల వేసి. పూలతో ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది.వీర ఆశయాలను అందరం కలిసి ముందుకు తీసుకుని వెళ్ళాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సొసైటీ జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి. వ్యవస్థాప అధ్యక్షులు లింగమల్ల శంకరయ్య. ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి. రాజయ్య. బాపన్న. పాఠశాల హెచ్ఎం. అరుణ. ఉపాధ్యాయులు ఇందిరా. శ్రీలక్ష్మి, ఏసురత్నం. విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యానికేతన్ హై స్కూల్లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- సింగరాయకొండ శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ లో చిన్నారుల ఆటపాటలతో, పల్లెటూరి వేషధారణలతో,పండుగ వాతావరణం ప్రతిబింబించేలా ఘనంగా సంక్రాంతి సంబరాలు. ఈ సందర్భంగా విద్యార్థులు మన సంప్రదాయాలు ఉట్టిపడేలా వినూత్న వేషధారణలతో ఆటపాటలాడి అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ సైకం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ఈ పండగ వాతావరణం లో ఈ వేడుకలు జరగటం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో ఘనంగా ముగ్గుల పోటీలు



యాడికి జనవరి 09 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ ) సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని యాడికి లోని స్టార్ పారడైజ్ హై స్కూల్ లో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్ మెంట్ నాగేంద్ర, ఇలాహి,రంగ మాట్లాడుతూ ముగ్గులు తెలుగింటి లోగిళ్లు అని తెలిపారు. ఆంధ్రుల సంస్కృతి, సాంప్రదాయాల పండుగ సంక్రాంతి అని తెలిపారు. సంక్రాంతి అంటే ముగ్గులు అని తెలిపారు.ముగ్గుల పోటీలలో బాలికలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మహిళ సీనియర్ ఖో ఖో క్రీడలకు ఎంపికైన కోచ్ పిడి బి.రూప

### విద్యార్థినిలు శశిరేఖ, అనిత

మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి :గత డిసెంబర్ 19న కల్వకుర్తి పట్టణంలో జరిగిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి సీనియర్ మహిళల ఖో ఖో ఎంపికలో మక్తల్ మండలం కర్ని ఉన్నత పాఠశాల విద్యార్థిని శశిరేఖ, గుర్లపల్లి గ్రామానికి చెందిన అనిత (పిఈటి) కర్ని పాఠశాల పిడి, ఎన్ ఐ ఎస్, ఖో ఖో కోచ్ బి. రూప ఆధ్వర్యంలో పాల్గొని, ఖో ఖో క్రీడల్లో క్రీడా మెలకువలను, క్రీడా ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి సీనియర్ ఖో ఖో పోటీలకు ఎంపికై, ఈ నెల 2 నుండి 8 వరకు కల్వకుర్తి పట్టణంలో జరిగిన ఖో ఖో క్యాంపులో మెరుగైన శిక్షణ పొంది, ఈ నెల 9 నుండి 11 వరకు వరంగల్ గీసుకొండ లో జరుగు రాష్ట్రస్థాయి 57వ సీనియర్ ఖో ఖో మహిళా క్రీడల్లో పాల్గొంటున్నారని కర్ని పాఠశాల పిడి, కోచ్ బి .రూప ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే పిడి బి. రూపను రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి అఫీషియల్ గా నియమించి, రాష్ట్రస్థాయి ఖో ఖో క్రీడలను ఆడించుటకు సమాచారమిచ్చినట్లు బి. రూప తెలిపారు. రాష్ట్రస్థాయి సీనియర్ మహిళ ఖో ఖో క్రీడలకు ఎంపికైన శశిరేఖను, అనితను, అఫీషియల్ గా ఎంపికైన పిడి బి.రూపను రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర మార్క్ ఫేడ్ చైర్మన్ రాఘవరెడ్డి, కృష్ణమూర్తి, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఒబేదుల్లాకొత్వాల్ ,విలియం, ఉపాధ్యక్షులు బి.గోపాలం, బాల రాజయ్య , డి వై ఎస్ ఓ వెంకటేష్ శెట్టి,కర్ని పాఠశాల హెచ్ఎం వెంకటయ్య గౌడ్, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు అభినందించారు.

## లంబసింగి బాలికల ఆశ్రమ వసతి గృహంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు

ఏ ఎస్ ఆర్ జిల్లా - చింతపల్లి ): పర్యాటక ప్రాంతంగా పేరొందిన ఆంధ్ర కశ్మీర్ లంబసింగి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.ఎస్.ఎన్ రాజు, వసతిగృహ అధికారిని ఎన్ కవిత నాయుడు ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంక్రాంతి సంబరాలలో రంగవల్లులతో పాటు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సంబరాలలో భోగి మంటలు వేశారు. చిన్నారులు వేసిన హరిదాసు తదితర వేషధారణలు ఆహుతులను విశేషంగా ఆకర్షించాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయునీలతో పాటు, విద్యార్థినిలు ప్రత్యేక వస్త్రాలంకరణలతో రంగవల్లుల పోటీలలోనూ, సాంప్రదాయ నృత్య ప్రదర్శనలలోనూ భాగస్వాములు అయ్యారు.

## ఈ నెల నుంచే యుసిసి చట్టాన్ని అమలు చేస్తాం



బరేలీ: ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఈ నెల నుంచే ఏకరూప పౌర స్మృతి (యుసిసి) అమలు కానున్నది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర సిఎం పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. గురువారం బరేలీలో 29వ ఉత్తరాయణి మేళాని పుష్కర్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఉత్తరాఖండ్ రాష్ట్రంలో యుసిసిని ఈ నెల నుంచే అమలు చేస్తాం' అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా యుసిసి ప్రాధాన్యత గురించి నొక్కి చెప్పారు. బాబా సాహబ్ భీమ్ రావ్ అంబేద్కర్ ఆర్టికల్ 44 ను ప్రవేశపెట్టినప్పుడు, అతను రెండు రాష్ట్రాలు, దేశాలలో ఏకరీతి సివిల్ కోడ్ అమలులో ఉండేలా నిబంధన పెట్టారు" అని ధామి చెప్పారు. కాగా, 2024 ఫిబ్రవరి ఏడవ తేదీన ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉమ్మడి పౌర స్మృతి బిల్లును పాస్ చేసింది. ఆ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం కూడా వెంటనే దక్కింది. ఆ తర్వాత మార్చి 12, 2024లో నోటిఫికేషన్ జారీ చేశారు. ఉమ్మడి పౌర స్మృతి 2024 చట్టాన్ని రూపొందించారు. జనవరి 2025 నుంచి ఆ చట్టాన్ని పూర్తిగా అమలు చేయనున్నట్లు చెప్పారు. యూసీసీ అమలు కోసం ప్రత్యేక పోర్టల్, మొబైల్ యాప్ డెవలప్ చేశారు. మహిళలు, పిల్లల సాధికారతే లక్ష్యంగా యూసీసీ అమలు ఉంటుందని సీఎం ధామి గతంలో తెలిపారు.

## బిజెపిని ఎలా ఢ కొట్టాలనేది ఆప్, కాంగ్రెస్‌లే నిర్ణయించుకోవాలి



శ్రీనగర్ : దేశ రాజధాని ఢిల్లీలో వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గత కొన్నిరోజులుగా ఇండియా బ్లాక్‌లో మిత్ర పక్ష పార్టీలుగా ఉన్న ఆప్, కాంగ్రెస్‌లు..అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం శత్రువులుగా మారాయి. ఈ పార్టీ నేతలు పరస్పరం నిందారోపణలు చేసుకుంటున్నారు. ఈ ఇరు పార్టీల నేతల విమర్శలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీస్తున్నాయి. హాట్ టాపిక్‌గానూ మారాయి. ఈ నేపథ్యంలో బిజెపితో తలపడాలంటే.. కచ్చితంగా ఆప్, కాంగ్రెస్‌లు మెరుగ్గా పోరాడాల్సి ఉందని జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అభిప్రాయపడ్డారు. తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా బ్లాక్ కాంగ్రెస్ కంటే.. ఆప్‌కే ఎక్కువ మద్దతు ఇస్తుందా? అని గురువారం మీడియా సమావేశంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు.. ఒమర్ అబ్దుల్లా స్పందించారు. 'ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో మాకు సంబంధం లేదు. దానిపై నేను మాట్లాడను. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని ఢకొట్టాలంటే.. ఆప్, కాంగ్రెస్ పార్టీలతోపాటు ఇతర పార్టీలు ఎలా మెరుగ్గా పోరాడాలో నిర్ణయించుకోవాలి' అని ఆయన జవాబిచ్చారు. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్, ఎస్‌పి, ఎన్‌సిపి, యుబిటి, ఆప్, సిపిఐ(ఎం), సిపిఐ, జెఎంఎం, డిఎంకెతోపాటు పలు పార్టీలు ఇండియా బ్లాక్‌లో భాగమయ్యాయి. ఇటీవల జరిగిన జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్, సిపిఐ(ఎం), ఇతర పార్టీలు కలిసి పోటీ చేసి విజయం సాధించాయి.ు

## ప్రవాసి భారతీయ దివాస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రధాని



భువనేశ్వర్ : నేడు ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో జరిగిన 18వ ప్రవాసి భారతీయ దివాస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మోడీకి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, విదేశాంగ శాఖామంత్రి ఎస్. జై శంకర్ ఘన స్వాగతం పలికారు. 'ప్రవాస భారతీయ దివాస్ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. దేశాభివృద్ధిలో భారతీయుల సహకారం మరువలేనిది. మన దేశ కళలు, సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచం మొత్తం ప్రచారం చేసేందుకు మనమందరం ఈరోజు ప్రతిజ్ఞ చేద్దాం' అని ఆ రాష్ట్ర సిఎం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాగా, ప్రవాస భారతీయ దివాస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు 50 దేశాలకు పైగా వివిధ దేశాల్లో నివశిస్తున్న భారతీయులు పెద్ద సంఖ్యలో నమోదు చేసుకున్నారు.

## ఉత్తరాది రాష్ట్రాలను వణికిస్తున్న చలి



న్యూఢిల్లీ : ఉత్తరాది రాష్ట్రాలను చలి వణికిస్తోంది. మరోసారి ఢిల్లీలో గాలి నాణ్యతలు (ఎక్యూఐ) పడిపోయాయి. గురువారం ఉదయం 7 గంటలకు ఢిల్లీలో 299 వద్ద ఎక్యూఐ నమోదైందని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ఆదివారం నుంచి వరుసగా ఢిల్లీలో వాయునాణ్యతలు పడిపోతున్నాయి. దీంతో ఢిల్లీని పొగమంచు కమ్మేసింది. రహదారులు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. ఈరోజు ఉదయం 5.30 గంటలకు కనిష్ట 6.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. కాగా, ఉత్తరాది రాష్ట్రాలను చలి వణికిస్తున్న సంగతి తెలిసిందే. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఈరోజు దట్టమైన మంచు కురిసింది. 7.30 గంటలకు లక్నోలో 7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ప్రయాగ్‌రాజ్‌లో 7.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఐఎండి తెలిపింది. హర్యానా, అంబాలాలో జనవరి 14 వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. జమ్మూకాశ్మీర్‌లో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. గురువారం 8.30 గంటలకు -3.2, గుల్మార్గ్ -4.6, పహల్గామ్‌లో -10.3, బనిహల్ 4.8, కుప్వారాలో -3.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది.

## బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకే ఫార్ములా ఈ-రేస్



హైదరాబాద్: తెలంగాణకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడం, హైదరాబాద్ నగర బ్రాండ్ ఇమేజ్‌ను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఫార్ములా ఈ-రేస్ కేసు నిర్వహించామని బిఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా ఈ-రేస్ కేసులో ఏసీబీ విచారణకు హాజరయ్యేందుకు వెళ్లే ముందు నందినగర్‌లోని తన నివాసం వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. న్యాయస్థానాలు, చట్టాలు, రాజ్యాంగంపై తమకు సంపూర్ణ విశ్వాసం, గౌరవం ఉందన్నారు. తాము ప్రభుత్వంలో ఉన్నప్పుడు బామ్మర్దులకు, కొడుకుకు కాంట్రాక్టులు ఇవ్వలేదని ఆయన వ్యాఖ్యానించారు. తాను 50 లక్షల రూపాయలతో ఎమ్మెల్యేని కొనడానికి వెళ్లిన దొంగను కాదు అంటూ రేవంత్ రెడ్డిని కేటీఆర్ విమర్శించారు. తాను అవినీతి చేయలేదని, కొంతమంది కాంగ్రెస్ నేతలు తనపై బురద చల్లి పబ్బం గడుపుకొంటున్నారని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడుతూనే ఉంటామని కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. ఇంకో వెయ్యి కేసులు పెట్టినా ఎదుర్కొంటామని, తమను పక్కదోవ పట్టించలేరని పేర్కొన్నారు.

# గౌరవం నిలపాలి!



తమిళనాడు సర్కారుకూ, ఆ రాష్ట్ర గవర్నర్‌కూ పొసగడం లేదన్నది కొన్నేళ్ళుగా జగమెరిగిన సత్యమే. ఆ విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. నూతన సంవత్సరంలో తమిళనాడు శాసనసభ తొలిసారి సమావేశమైనప్పుడు సభను ఉద్దేశించి గవర్నర్ చేయాల్సిన ప్రారంభ ప్రసంగం వరుసగా మూడో ఏడాది సైతం రచ్చ రాజేసింది. శాసనసభలో ప్రసంగించకుండానే గవర్నర్ ఆర్.ఎన్. రవి నిష్క్రమించడం వివాదాస్పదమైంది. రాష్ట్రాల యూనియనైన భారత సమాఖ్య వ్యవస్థలో గవర్నర్ల పాత్రపై ఇది మళ్ళీ చర్చకు తావిచ్చింది. అత్యంత గౌరవాస్పదమైనదైన గవర్నర్ పదవి, ఇటీవల గవర్నర్లు కొందరు వ్యవహరిస్తున్న తీరు దురదృష్టవశాత్తూ చర్చనీయాంశమవుతోంది. రాజ్యాంగబద్ధ పదవిని చేపట్టాక రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించాల్సిన వ్యక్తులు పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు ఆ యా రాష్ట్ర ప్రభుత్వాలతో కయ్యానికి కాలుదువ్వుతూ, రాజ్యాంగ పరిధిని మించి ప్రవర్తిస్తున్నారన్నదీ నిష్ఠురసత్యమే. గవర్నర్ హోదా దుర్వినియోగం కావడం కొత్త ఏమీ కాదు. అదో సుదీర్ఘ చరిత్ర. ఒకప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ చక్రం తిప్పిన రోజుల్లో గవర్నర్లు వట్టి రబ్బరు స్టాంపులనే పేరుండేది. కేంద్రం పనుపున రాష్ట్రాల్లో ప్రతిపక్ష ప్రభుత్వాలను ఒక్క కలం పోటుతో బర్తరఫ్ చేశారనే దుష్కీర్తికీ కొదవ లేదు. ఢిల్లీ గద్దెపై పార్టీ జెండా మారినా... ఇప్పుడూ అదే రకమైన దుర్వినియోగం వేరొక పద్ధతిలో కొనసాగుతోందని వాపోవాల్సి వస్తోంది. గతంలో కాంగ్రెస్ పాలకులు చేశారు కాబట్టి ఇప్పుడు మేమూ ఆ రకంగానే ప్రవర్తిస్తామని ప్రస్తుత పాలకులనుకుంటే అది సమర్థనీయం కాదు. రాజ్యాంగ విధినిర్వాహక పదవుల దుర్వినియోగం వ్యక్తులకే కాక, వ్యవస్థకూ మాయని మచ్చవుతుంది. 'టీమ్ ఇండియా' అంటూ కేంద్ర పాలకులు తరచూ ఆదర్శాలు పైకి వల్లె వేస్తున్నా, ఆచరణలో జరుగుతున్నది వేరు. బీజేపీయేతర ప్రభుత్వాలను లక్ష్యంగా చేసుకొని, రాజ్‌భవన్‌ను రాజకీయ అస్త్రంగా వాడుతున్నారనే ఆరోపణ... కొన్నేళ్ళుగా కేరళ నుంచి కశ్మీర్ దాకా అనేకచోట్ల వినిపిస్తున్నది. తమిళనాట డీఎంకే సర్కారుతో గవర్నర్ రవికి మొదటి నుంచీ ఉప్పు నిప్పే! ఏళ్ళ తరబడి పాటిస్తూ వస్తున్న వ్యవస్థీకృత సభా సంప్రదాయాలను తోసిరాజనడమే కాదు... లౌకికవాదం సహా పలు అంశాలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. సాక్షాత్తూ రాజ్యాంగమే లౌకికవాదాన్ని ఔదలదాల్చిన దేశంలో... రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన గవర్నరే... అది వట్టి యూరోపియన్ సిద్ధాంతమనీ, భారతదేశంలో దానికి చోటులేదనీ వ్యాఖ్యానించారు. అది తీవ్ర విమర్శలకు తావిచ్చింది. ఆ మధ్య ప్రసారభారతి కార్యక్రమంలో, ఇప్పుడు చట్టసభలో జాతీయ గీతాలాపనపై ఆయన రగడ చేశారు. నిజానికి, తమిళనాట అధికారిక కార్యక్రమాలన్నిటా 'తమిళతల్లి స్తుతి' (తమిళ్‌తాయ్ వాళ్తు)ని ప్రార్థనా గీతంగా పాడడం 1970 నుంచి ఉన్నదే. 2021 డిసెంబర్‌లో దాన్ని రాష్ట్ర గీతంగానూ ప్రకటించారు. తమిళ ప్రభుత్వ కార్యక్రమాలన్నిటినీ తమిళ్‌తాయ్ వాళ్తుతో ఆరంభించి, జాతీయ గీతాలాపనతో ముగించడం దశాబ్దాల సంప్రదాయం. ఆ సంగతే ముందుగానే ప్రభుత్వం చెప్పినప్పటికీ, దాన్ని గౌరవించాల్సిన గవర్నర్ పదేపదే విభేదించడం, అంతటితో ఆగక 'ద్రావిడనాడు' భావనపైనే అభ్యంతరాలు చెప్పడం, ఒక కార్యక్రమంలో అధికారిక గీతం నుంచి ద్రావిడనాడు ప్రస్తావన అనుమానాస్పద రీతిలో తొలగింపునకు గురికావడం... అన్నీ వివాదాలే. సభాసమావేశాల ప్రారంభ ప్రసంగంలో ప్రభుత్వ విధానప్రకటనను సభ్యుల ముంగిట ప్రతిపాదించడం గవర్నర్ రాజ్యాంగ విధి. కానీ, 2023లోనూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రసంగ పాఠంలో 'ద్రావిడ నమూనా పాలన' సహా కొన్ని అంశాలను రవి ఉద్దేశపూర్వకంగానే వదిలేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయన్నదీ చదవలేదు. అదేమంటే, ప్రసంగపాఠంలో కొన్ని అంశాలు తప్పుదోవ పట్టిస్తున్నాయంటూ తీవ్రమైన వ్యాఖ్యే చేశారు. పెరియార్ రామసామి, కామరాజ్, అణ్ణాదురై, కరుణానిధి, అంబేద్కర్ లాంటి పేర్లను చదవడానికి నిరాకరించడం, 'తమిళనాడు' బదులు 'తమిళగం' అనాలనడం రవిపై గతంలోనే విమర్శల వేడి పెంచాయి. ఇలా రాజ్యాంగ పరిధిని పదేపదే ఉల్లంఘించి, వివాదాలకు కేంద్రమవడం సరికాదు. ఆ మాటకొస్తే ప్రజలెన్నుకున్న ప్రభుత్వంతో కేంద్ర పాలకులు కూర్చోబెట్టిన గవర్నర్లు తలపడడం, ప్రభుత్వ అధికారిక బిల్లుల్ని ఆమోదించకుండా తాత్సారం చేయడం, వైస్ ఛాన్సలర్ల నియామకానికి మోకాలడ్డడం, బాహాటంగా పాలనను విమర్శించడం... ఇవన్నీ పశ్చిమ బెంగాల్, పంజాబ్, కర్ణాటక సహా పలుచోట్ల కొద్దికాలంగా చూస్తున్నదే. రాజ్‌భవన్లు రాజకీయ కేంద్రాలవుతున్నాయన్న విమర్శకు ఇలాంటివే కారణం. ప్రాథమిక హక్కుల్లో భాగంగా వ్యక్తిగత హోదాలో ఎవరికి ఎలాంటి అభిప్రాయాలున్నా తప్పు లేదు. భావప్రకటన స్వేచ్ఛను తప్పుపట్టనూ లేము. కానీ, రాజ్యాంగబద్ధ హోదాలో ఉన్న వ్యక్తుల నుంచి ఆశించేది వేరు. సదరు హోదా తాలూకు గౌరవానికి భిన్నమైన అభిప్రాయాల్ని వ్యక్తీకరించినా, ప్రజా ప్రభుత్వ పాలనకు రాజ్యాంగహోదాతో అభ్యంతరం చెప్పినా అది హర్షణీయం కాదు. ఒక విధంగా అది రాజ్యాంగ విధులకే ఉల్లంఘన. రాష్ట్ర మంత్రిమండలి సలహా సూచనల మేరకే గవర్నర్ వ్యవహరించాలంటూ 1974లోనే ఏడుగురు సభ్యుల సుప్రీమ్ కోర్ట్ ధర్మాసనం చెప్పిన మాట శిరోధార్యం కావాలి. కేంద్రంలో రాష్ట్రపతి లాగా, రాష్ట్రంలో ప్రభుత్వ ఆలోచనకు అద్దం పట్టాల్సిన గవర్నర్లు ఆ రాజ్యాంగ విధిని విస్మరించ లేరు. వన్నె తగ్గించే పనుల్ని మానుకుంటేనే ప్రజాస్వామ్య స్ఫూర్తి గెలుస్తుంది. రాజ్యాంగ రూపకర్తల సదాశయం నిలుస్తుంది.

# మరో సరికొత్త కనిష్టానికి రూపాయి

### బాబోయ్ రూపాయ్
### 17 పైసలు పతనమై 85.91 వద్ద ముగింపు
### గతేడాది సుమారు 3 శాతం డౌన్
### దిగుమతులు, విదేశీ విద్య మరింత భారం
### ఐటీకి లాభించినా.. పోటీపరంగా ప్రతికూలం

కీలక కరెన్సీగా చలామణీ అవుతున్న డాలర్ మారకంలో రూపాయి విలువ నానాటికీ తగ్గిపోతోంది. తాజాగా బుధవారం 17 పైసలు పతనమై మరో కొత్త కనిష్ట స్థాయి 85.91కి క్షీణించి 86 స్థాయికి మరింత చేరువైంది. గతేడాది మొత్తం మీద చూస్తే రూపాయి విలువ 3 శాతం కరిగిపోయింది. అంతర్జాతీయంగా భౌగోళిక .. రాజకీయ అనిశ్చితి, మన మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడులు తరలిపోతుండటం, మిగతా కరెన్సీలతో పోలిస్తే డాలరు బలపడుతుండటం, పెరుగుతున్న వాణిజ్య లోటు .. ముడి చమురు రేట్లులాంటి అంశాలు రూపాయి పతనానికి కారణమవుతున్నాయి. ఇలా రూపాయి రోజురోజుకూ సెంచరీకి దగ్గరవుతుండటం పలు వర్గాలను కలవరపెడుతోంది. రూపాయి పడిపోవడం కొన్ని ఎగుమతుల ఆధారిత రంగాలకు లాభించేదే అయినా.. దిగుమతుల ఆధారిత రంగాలకు మాత్రం బిల్లుల మోత మోగిపోతోంది. విదేశీ విద్య కూడా భారమవుతోంది. ఈ నేపథ్యంలోనే రూపాయి పతనంతో ప్రభావితమయ్యే అంశాలపై ప్రత్యేక కథనం.

### ఎగుమతి చేసే ఆటో కంపెనీలకు ఓకే..

వాహనాలను ఎగుమతి చేస్తున్న బజాజ్ ఆటో, మారుతీ సుజుకీ వంటి దేశీ ఆటోమొబైల్ కంపెనీలకు రూపాయి క్షీణత లాభించనుంది. అలాగే, ఆటో విడిభాగాల తయారీ సంస్థల ఆదాయాల్లో కూడా ఎక్కువ భాగం ఎగుమతుల నుంచి వస్తుండటంతో వాటికి కూడా ప్రయోజనకరంగానే ఉంటుంది. భారత ఆటోమొబైల్ విడిభాగాల ఎగుమతుల్లో అమెరికా వాటా ఏకంగా 33 శాతంగా ఉంటోంది. మరోవైపు, దిగుమతుల ఆధారిత లగ్జరీ కార్ల తయారీ సంస్థలైన మెర్సిడెస్-బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడి, వోల్వోలాంటి కంపెనీలకు మాత్రం రూపాయి పతనం ప్రతికూలమే అవుతుంది.

### ఐటీ, ఫార్మా హ్యాపీస్...

దేశీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) రంగానికి రూపాయి క్షీణత బాగా లాభిస్తుంది. చాలామటుకు సంస్థల ఆదాయాలు డాలర్లలోనే ఉండటం వల్ల రూపాయి 1 శాతం క్షీణిస్తే ఐటీ కంపెనీల ఆదాయం సుమారు 0.5 శాతం, లాభం దాదాపు 1.5 శాతం పెరుగుతుందని అంచనా. మూడో త్రైమాసికంలో డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 125 పైసలు పైగా పతనమైంది. దీంతో ఐటీ సంస్థల మార్జిన్లు 30-50 బేసిస్ పాయింట్లు (0.30-0.50 శాతం) వరకు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. అయితే, ఇదే సమయంలో చైనా



యువాన్, జపనీస్ యెన్, మెక్సికన్ పెసోలాంటివి కూడా పతనం కావడం వల్ల ఆకర్షణీయమైన రేటుకు సేవలు అందించడంలో మన సంస్థలకు పోటీ పెరిగిపోతోంది. ఇక ఫార్మా విషయానికొస్తే.. మన ఫార్మా ఎగుమతుల్లో మూడో వంతు వాటా అమెరికా మార్కెట్‌దే ఉంటోంది కాబట్టి ఎగుమతి కంపెనీలకు రూపాయి పతనం సానుకూలంగా ఉంటుంది. అయితే, రూపాయి క్షీణత వల్ల.. దేశీ మార్కెట్‌పై ఫోకస్ పెట్టే సంస్థలకు వ్యయాలు పెరుగుతాయి.

### దిగుమతులకు భారం..

చమురు, పసిడి మొదలైన వాటి కోసం భారత్ ప్రధానంగా దిగుమతులపై ఆధారపడాల్సి వస్తోంది. పెట్రోల్‌తో మొదలెడితే ప్లాస్టిక్, ఎరువుల వరకు మనకు నిత్యం అవసరమయ్యే అనేక ఉత్పత్తులు, సర్వీసుల్లో క్రూడాయిల్ కీలకపాత్ర పోషిస్తోంది. ఆయిల్ రేటు పెరిగిందంటే.. దానికి సంబంధమున్న వాటన్నింటి రేట్లూ పెరుగుతాయి. రూపాయి మారకం విలువ వచ్చే ఏడాది వ్యవధిలో సగటున ప్రస్తుత స్థాయిలోనే ఉంటే దిగుమతుల బిల్లు భారం ఏకంగా 15 బిలియన్ డాలర్లకు పైగా (సుమారు రూ. 1.27 లక్షల కోట్లు) పెరగవచ్చని అంచనా. కరెన్సీ బలహీనపడటం వల్ల వంటనూనెలు, పప్పులు, యూరియా, డీఏపీలు మొదలైన దిగుమతులపై ప్రభావం ఎక్కువగా పడుతుంది. ప్రస్తుతం భారత్‌లో అసెంబుల్ చేసే స్మార్ట్‌ఫోన్లలో 80-90 శాతం వరకు దిగుమతి చేసుకున్న విడిభాగాలు ఉంటున్నాయని, ఫలితంగా రూపా యి క్షీణత వల్ల స్మార్ట్‌ఫోన్లతో పాటు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు ప్రియమవుతాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించి కరెన్సీ విలువ 5 శాతం క్షీణిస్తే వ్యయాలు 2 శాతం పెరుగుతాయని అంచనా. థర్మల్ విద్యుత్ ప్లాంట్ల కోసం దిగుమతి చేసుకున్న బొగ్గును కూడా వాడుతుంటారు. మారకం విలువ ఒక్క రూపాయి మారినా.. దిగుమతి చేసుకున్న బొగ్గుతో నడిచే పవర్ ప్రాజెక్టుల్లో ఉత్పత్తి చేసే విద్యుత్ వ్యయాలు యూనిట్‌కి 4 పైసల మేర మారిపోతాయి.

### విదేశాల్లో చదువు.. తడిసిమోపెడు..

చాలామటుకు అంతర్జాతీయ యూనివర్సిటీలు విదేశీ కరెన్సీల్లోనే (డాలరు, పౌండ్లు, యూరోల్లాంటివి) ట్యూషన్ ఫీజులు వసూలు చేస్తాయి. దీంతో రూపాయి బలహీనపడే కొద్దీ ఫీజుల భారం పెరుగుతుంటుంది. అలాగే విద్యాభ్యాసం కోసం అక్కడ నివసించే భారతీయ విద్యార్థుల రోజువారీ ఖర్చులు (ఇంటద్దె, ఆహారం, రవాణా మొదలైనవి) మన మారకంలో చూసుకుంటే పెరిగిపోతాయి. ఉదాహరణకు సగటున 50,000 డాలర్ల ట్యూషన్ ఫీజును పరిగణనలోకి తీసుకుంటే, గతేడాది రూపాయి విలువ 3 శాతం పడిపోవడంతో, జనవరిలో సుమారు రూ. 41.39 లక్షలుగా ఉన్న ట్యూషన్ ఫీజు .. డిసెంబర్ నాటికి రూ. 42.90 లక్షలకు పెరిగింది. అంటే డాలరు రూపంలో ఫీజు అంతే ఉన్నా.. రూపాయి విలువ పడిపోవడంతో కేవలం పన్నెండు నెలల్లో ఏకంగా రూ. 1.51 లక్షలకు పైగా భారం పెరిగినట్లయింది.

# నిగ్గు తేల్చాల్సిందే



రాష్ట్రంలో రాజకీయ, పరిణామాలు సంచలనం రేపుతున్నాయి. నాయకులు వార్తల్లో వ్యక్తులవుతున్నారు. ఎక్కువ భాగం అవినీతి, క్రిమినల్ కేసుల్లో ఇరుక్కుని జెండాకెక్కుతున్నారు. తెలంగాణ మాజీ మంత్రి కె.తారక రామారావుపై ఫార్ములా ఈ-రేసు కేసు ప్రకంపనలు సృష్టిస్తున్నది. హెచ్‌ఎండీఏ నిధులను మంత్రిమండలితో పాటు ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే గ్రీన్‌కో కంపెనీకి తరలించారనే ఆరోపణలతో కేటీఆర్ అయన అనుచర అధికారగణంపై ఎఫ్ఐఆర్ నమోదైంది. దీనిపై కేటీఆర్ కోర్టు కెళ్లడం, పది రోజుల మధ్యంతర రక్షణ తర్వాత క్వాష్ పిటిషన్‌ను కొట్టేసింది.నిధుల దుర్వినియోగం జరిగిందనడానికి ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నాయని హైకోర్టు కుండబద్దలు కొట్టింది. ఒకవైపు హైకోర్టు ఈ తీర్పును చెబుతుండగానే, మరోవైపు ఏసీబీ గ్రీన్‌కో, ఇతర కంపెనీల్లో సోదాలు నిర్వహించి ఫైళ్లను స్వాధీనం చేసుకుంది. ఇంకో వైపు కేటీఆర్ 'సుప్రీం'లో స్పెషల్ లీవ్ పిటిషన్‌ను వెంటనే దాఖలు చేయగా, తమ వాదనలూ వినాలంటూ సర్కారు కేవియట్ వేసింది. దీంతో తెలంగాణ రాజకీయాలు చలికాలంలోనూ వేడెక్కాయి. రాష్ట్రానికి మంత్రిగా ఉన్న వ్యక్తి ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా ఉండాలని వాదనల సందర్భంగా హైకోర్టు వ్యాఖ్యానించడం గమనార్హం. ఎఫ్ఐఆర్‌ని ప్రాథమిక దశలోనే కొట్టివేయాలన్న కేటీఆర్ అభ్యర్థనను నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. ఎఫ్ఐఆర్‌లో ఏసీబీ చేసిన ఆరోపణలకు తొలిదశలో సాక్ష్యాలు, ఆధారాలు దొరకవనీ, దర్యాప్తు సంస్థకు తగిన సమయం, అవకాశం ఇవ్వాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. కేటీఆర్‌కు విచారణకు సహకరించడం మినహా మరో మార్గం లేదిప్పుడు. సందట్లో సడేమియలా ఏసీబీ ఎఫ్ఐఆర్‌ను పట్టుకుని ఎన్‌ఫోర్స్‌మెంటు డైరెక్టరేట్(ఈడీ)సైతం రంగంలోకి దిగి కేటీఆర్‌కు తాఖీదులు పంపింది. ఇక విచారణల పర్వం కొనసాగుతూనే ఉంటుంది. కేటీఆర్‌ను అరెస్ట్‌చేసే అవకాశం లేకపోలేదు. అనవసర రాద్ధాంతం చేయకుండా నిందితులు, చట్టాన్ని తన పని తాను చేసుకోనివ్వాలి. లొట్టపీసు కేసంటూ బీఆర్‌ఎస్ గుంపంతా సర్కారుపై విరుచుకు పడుతున్నది. ఒకవేళ అదేనిజమైతే, భయ పడాల్సిన పనేముంది? న్యాయ పోరాటంతో తన సచ్ఛీలతను నిరూపించు కోవాల్సిందే. మరక మంచిదే అని మురవాల్సిందే. విమర్శలతో తుడిచేసుకోవడానికి ఇది రాజకీయ ఆరోపణకాదు. ఈ కేసు విలువైన ప్రజాధనాన్ని అక్రమార్కుల బొక్కసం నింపిన అవినీతి వ్యవహారం. హెచ్‌ఎండీఏ నిధులను దారి మళ్లించిన వారిలో కేటీఆర్‌తోపాటు అప్పటి పురపాలక శాఖ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, హెచ్‌ఎండీఏ సీఈ బీఎల్‌ఎన్ రెడ్డిని సైతం నిందితులుగా చేర్చి ఎఫ్ఐఆర్ ఫైల్ చేసిన సంగతి తెలిసిందే. అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతగా ఉండకపోతే, పారదర్శకతతో పాలన చేయకపోతే, ఆ శాపం అధికారం కోల్పోయాక యమపాశంలా వెంటాడుతున్నదనే దానికి ఇది ఓ ఉదాహరణ.ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.55 కోట్లు గ్రీన్‌కో సంస్థకు చెల్లించేశారు. విలువైన ప్రజాధనాన్ని అప్పనంగా సరిహద్దులు దాటించేశారు. దీనికి హెచ్‌ఎండీఏ కమిషనర్ వాంగ్మూలమే సాక్ష్యం. పాలకులకైనా, ప్రతిపక్షమైనా చట్టం అందరికి సమానమనేలా విచారణ సాగాలి. ప్రజాప్రతినిధులు అవినీతికి దూరంగా ఉన్నామంటూ మాటలు చెప్పడం కాదు. ఉండాలి కూడా. ఆదర్శమవ్వాలి. అంతేకాని మాటలతో నీతిమంతులు కాలేరు. ఇప్పటికే కూతురు ఐదునెలలు జైల్లో ఉన్న కాలమంతా కేసీఆర్‌కు కునుకు పట్టలేదన్నది వాస్తవం. ఈలోగా మరో కేసు కేటీఆర్ కుటుంబం ఖాతాలో వచ్చి చేరింది. కాగా అర్వింద్‌కుమార్ అప్రూవర్‌గా మారడానికి అంగీకరించినట్టు వార్తలు. అదేగనక జరిగితే ఫార్ములా ఈ-రేసు కేసు భాగోతం మెడకు చుట్టుకుంటుంది. ఏదిఏమైనా కేసు విచారణను కేటీఆర్ ఎదుర్కొవాల్సిందే, సహకరించాల్సిందే. ఒకవేళ ఆయన చెప్పినట్టుగానే తప్పులేదనుకుంటే గొడవేలేదు. "నిజం నిలకడ మీద తేలుతుంది. కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకొస్తారు" అని హరీష్‌రావు, "నా మాటలు రాసిపెట్టుకోండి.ఈ ఎదురుదెబ్బల నుంచి బలంగా పుంజుకుంటా..సర్కార్ అబద్ధాలు నన్ను దెబ్బతీయలేవు" అని కేటీఆర్ వ్యాఖ్యానించినట్టు జరుగుతుందో,లేదో కాలమే సమాధానం చెప్పాలి.ఈ కేసులు, జైళ్లు రాజకీయంగా ఎవరికి లాభిస్తాయి, ఎవరికి నష్టం కలిగిస్తాయనే విషయాల చుట్టూ తిరగడం కాదు. ఎవరు నిజంగా దోషులో నిగ్గుతేలాలి ! అంతేకాని కక్షలు, దృష్టి మళ్లింపు రాజకీయాలుగా వ్యవహారం నడవకూడదు.